




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :89 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 21 - నవంబర్- 2025


## తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



- ★ తిరుచానూరు, తిరుమలలో రాష్ట్రపతి ముర్ము పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.
- ★ తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## మోదీ, బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే ఇంకా పార్టీలో ఎందుకున్నారు శశిథరూర్‌పై షీలాదీక్షిత్ కుమారుడి ఆగ్రహం

- బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే వాటినే అనుసరించాలని సూచన
- ఇంకా ఎంపీగా ఉన్నందువల్లే కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా? అని ప్రశ్న
- కాంగ్రెస్ పాలన కంటే మోదీ పాలన బాగుందని ఆధారాలతో వివరణ ఇవ్వాలని డిమాండ్



ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై తరుచూ ప్రశంసలు కురిపిస్తున్న సొంత పార్టీ ఎంపీ శశిథరూర్‌పై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా కాంగ్రెస్ పార్టీలో ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే శశిథరూర్ ఆ పార్టీలో కొనసాగడం సరికాదని అన్నారు. శశిథరూర్ సమస్య ఏమిటంటే ఆయనకు దేశం గురించి పెద్దగా తెలియదని అన్నారు. కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా ఉంటూ, దేశానికి ఎవరైనా మంచి చేస్తున్నారని శశిథరూర్ భావిస్తే వారి సిద్ధాంతాలనే అనుసరించాలని సూచించారు. మిగతా..2లో

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

### హాజరైన మోదీ, చంద్రబాబు



వివరాలు 2లో..

ఢిల్లి : జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా,

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



- తెలంగాణలో ఇక కేసీఆర్ అనేది గతం అన్న కోమటిరెడ్డి
- తెలంగాణలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే అన్న కోమటిరెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం సీట్లు గెలుచుకుంటామని ధీమా
- తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టీకరణ

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి మిగతా..2లో

# సీఎం, కలెక్టర్ల మధ్య ఆసక్తికర సంభాషణ..

- సీఎం రేవంత్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది.
- ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ వారివురి మధ్య జరిగిన ఆ సంభాషణ ఏంటి? వైరల్ అయ్యేంతగా అందులో ఏముందంటే.?



వివరాలు 2లో..

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 19న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో మీటింగ్‌లో కలెక్టర్.. తాను మాట్లాడదలచుకున్న అంశాన్ని

## బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

- ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పీఎస్‌లో కేసు నమోదు
- నేడు కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు
- కోడ్ ఉల్లంఘించిన అంశంలో కేటీఆర్‌పై నమోదైన కేసు కొట్టివేసిన హైకోర్టు



ఢిల్లి : కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వారిపై నమోదైన కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. 2023లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజకీయ కక్షల కారణంగానే కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేశారని బండి సంజయ్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు, మిగతా..2లో

## విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

మంటల ధాటికి 2 కార్లు దగ్ధం,

పాక్షికంగా దగ్ధమైన 2 కార్లు

నాలుగు ఫైరింజన్లతో మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది



విశాఖ మద్దిలపాలెంలోని ఓ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మంటల ధాటికి 2 కార్లు దగ్ధమయ్యాయి, మిగతా..2లో

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం! - రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

24 నాటికి వాయుగుండంగా మారే ఛాన్స్

కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడి



ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి మిగతా..2లో

## విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం



- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి
- కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

అమరావతి : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. మిగతా..2లో

## ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం: 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



అమరావతి : వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై మిగతా..2లో

## సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్ వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్

- నాంపల్లి సీబీఐ కోర్టు వద్ద వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్
- బేగంపేటలోనూ భారీగా ట్రాఫిక్‌జామ్



వివరాలు 2లో..

మొదటి పేజీ తరువాయి

## తిరుమల చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

తిరుమల, నవంబర్ 20: భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాళ (గురువారం) మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరులో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

## మోదీ, బీజేపీ సిద్ధాంతాలు నచ్చితే ఇంకా పార్టీలో ఎందుకున్నారు శశిథరూర్‌పై షీలాదీక్షిత్ కుమారుడి ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ కావడం వల్లే ఇంకా మీరు పార్టీలో ఉన్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన కంటే మోదీ పాలన బాగుందని, బీజేపీ వ్యూహాలు బాగున్నాయని శశిథరూర్ భావిస్తే అందుకు తగిన ఆధారాలతో వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా చేయడం లేదంటే ఆయన మోసపూరితంగా వ్యవహరిస్తున్నారనే అర్థమని సందీప్ దీక్షిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శశిథరూర్ గత కొంతకాలంగా ప్రధానికి, కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా మాట్లాడుతున్న విషయం తెలిసిందే.

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం! - రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి

వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతల కన్నా తక్కువ : రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్రం మొత్తం చలితో గజగజ : కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి. ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలిలో పెరిగిన తేమ శాతం : అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసరుతోంది. భౌగోళిక పరిస్థితి వల్ల : తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

## బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

దర్యాప్తులో పూర్తి వివరాలు లేవని పేర్కొన్న హైకోర్టు, ఈ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై కేసు నమోదైంది. ప్రభుత్వ పథకాల గురించి గోరటి వెంకన్న సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద కేటీఆర్‌ను ఇంటర్వ్యూ చేశారని, అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారని పోలీసులు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా ఇంటర్వ్యూ ఉందని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. అయితే రాజకీయ లబ్ధి కోసం ఈ కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం వారిపై నమోదైన కేసును కొట్టివేసింది.

## సీఎం, కలెక్టర్ల మధ్య ఆసక్తికర సంభాషణ..

ఇంగ్లీష్‌లో చెప్పబోయారు. ఇంతలో సీఎం కలుగజేసుకుంటూ.. 'కలెక్టర్ గారూ.. తెలుగులో మాట్లాడండి. తెలుగు వచ్చు కదా?' అని నవ్వుతూ తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. దీనికి కలెక్టర్ నవ్వుతూనే స్పందిస్తూ.. 'వస్తది సర్' అని సమాధానమిచ్చారు. ఆ తర్వాత వీరి సంభాషణ కొనసాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కలెక్టర్ గరీమా అగర్వాల్‌ల మధ్య జరిగిన ఈ సరదా సంభాషణ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తూ రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి మేం ఇక్కడ అరెస్టులు చేయడం లేదు



కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం తెలిపిన విషయంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రతిపక్షమంతా ఎప్పుడో జైలులో ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో రాజకీయ జోక్యం లేదని అన్నారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల నేతల విచారణలో తమ ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు.

# విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

మొదటి పేజీ తరువాయి

మరో రెండు కార్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. నాలుగు ఫైరింజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలార్పారు. మద్దిలపాలెం నుంచి ఇసుకతోటకు వెళ్లే జాతీయ రహదారి సమీపంలో వంశీ ఫంక్షన్ హాల్ కింద ఈ కార్ల షోరూమ్ ఉంది. ఐదంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో విద్యుదాఘాతం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. తుక్కు దుకాణంలో అగ్నిప్రమాదం: విశాఖలోని మధురవాడ ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. స్థానిక కొమ్మాది సమీపంలోని దేవిమెట్ట ప్రాంతంలో ఉన్న ఓ తుక్కు దుకాణంలో అకస్మాత్తుగా మంటలు ఎగసి పడ్డాయి. ఇవి అక్కడి ప్లాస్టిక్ వస్తువులకు అంటుకోవడంతో మంటల తీవ్రత పెరిగింది. దీంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు అలముకున్నాయి. స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

### విశాఖ కార్ల షోరూమ్‌లో అగ్నిప్రమాదం - ఎగసిపడిన మంటలు

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఎగసిపడుతున్న అగ్నికీలలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పీఎం పాలెం పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి




ఉంది. ?తుక్కు దుకాణాన్ని మధురవాడ ప్రియదర్శిని కాలనీకి చెందిన శామ్యూల్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖ ఇసుకతోటలో ఓ బహుళంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ భవనంలోని ఒక ప్రముఖ కార్ల షోరూమ్?లో మండల వ్యాపించాయి. ఉదయం 6 గంటల ప్రాంతంలో భవనం నుండి దట్టమైన పొగ రావడంతో స్థానికులు ,భవన వాచ్మెన్ అప్రమత్తమయ్యారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటా హుటిన సంఘటన ప్రాంతానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు మూడు గంటల పైగా కష్టపడి మంటల్ని అదుపు చేశారు. 'సుమారు ఉదయం 7 గంటల సమయంలో సమాచారం అందింది. వెంటనే విశాఖపట్నం అగ్నిమాపక సిబ్బంది ప్రమాదం జరిగిన ప్రదేశానికి వచ్చారు. ప్రమాద తీవ్రత బట్టి ఇతర ఫైర్? స్టేషన్లకి సమాచారం ఇచ్చాం. సుమారు 7 అగ్నిమాపక వాహనాలను ఏర్పాటు చేశాం. పరిస్థితిని అదుపులోకి తీసుకున్నాం.' - రేణుకయ్య విశాఖ జిల్లా ఫైర్ అధికారి మంటలు వ్యాపించిన భవనంలో కార్ల షోరూం ఉండటం కార్ల మరమ్మతు నిమిత్తం వినియోగించిన వ్యర్థ పదార్థాలు ఉండడం మంటలు వ్యాప్తికి దోహదపడ్డాయని అగ్నిమాపక శాఖ అధికారులు అంటున్నారు. సెల్లార్?లో ప్రమాదం జరగడం వల్ల ఫైర్ ఫైటింగ్ కి ప్రతికూల వాతావరణం ఇబ్బంది పెట్టిందని చెప్పారు. ప్రమాదం జరిగిన భవనంలో ఒక జిమ్ ఉండడం ఆ సమయంలో పదిమంది జిమ్ములో ఇరుక్కుపోవడంతో జిమ్ములోని సామాగ్రితో అద్దాలు బద్దలు కొట్టి వారిని బయటికి తీసుకొచ్చినట్టుగా ఫైర్ అధికారులు చెప్తున్నారు. సుమారుగా 14గు పైగా అగ్నిమాపక శాఖ వాహనాలు ఈ ఫైర్ ఫైటింగ్ లో పాల్గొన్నాయి. విద్యుత్ ఘాతం వల్ల ప్రమాదం జరిగింది, అనడంతో ఈపీడీసీఎల్ అధికారులు ప్రమాదం జరిగిన భవనాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంతో నగరంలోని భవనందారులు జాగ్రత్తలు తీసుకోవాలని. ఫైటింగ్ పరికరాలతో ఉంచుకోవడం భవనాల్లో వ్యర్థ పదార్థాలని పోగు చేసి ఉంచడం లాంటి ప్రక్రియలు చేయకూడదని హెచ్చరిస్తున్నారు. 'భవనంలో నుంచి దట్టమైన పొగలు రావడంతో స్థానికులను అప్రమత్త చేశాం. జిమ్?లో ఉన్న వారు భయాందోళనలో ఉండడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. వారిని డంబుల్స్?తో అద్దాలను పగ్గాలగొట్టామని చెప్పాం. దాంతో భవనంలో లోపల వ్యాపించి ఉన్న దట్టమైన పొగ బయటకు వచ్చింది.'

# సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్ జగన్ - వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్‌చల్

మొదటి పేజీ తరువాయి

అమరావతి : అక్రమాస్తుల కేసులో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. మరోవైపు వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే ఆగిపోయారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కావడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు.

### సీబీఐ కోర్టుకు హాజరైన వైఎస్? జగన్ - వైఎస్సార్సీపీ కార్యకర్తల హల్?చల్

వివేకా కుమార్తెను పలకరించని జగన్ : వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు కొనసాగించే పిటిషన్‌పై వాదనలకు సునీత హాజరయ్యారు. ఈ కేసులో నిందితులు వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి వాదనలు వినిపించారు. అదే సమయంలో అక్రమాస్తుల కేసులో జగన్ కోర్టుకు హాజరయ్యారు. ఒకరికొకరు ఎదురుపడ్డా సునీతను చూసి కూడా జగన్? పలకరించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకే కుటుంబానికి చెందిన బాధితులు, నిందితులు ఒకేసారి కోర్టుకు హాజరయ్యారంటూ పలువురు అభిప్రాయపడ్డారు. రోడ్డుపై నినాదాలు : జగన్ నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు హాజరుతో అక్కడికి చేరుకున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించారు. కోర్టు సమీపంలో రోడ్డుపై గుంపులుగా చేరి నినాదాలు చేశారు. '2029లో రప్పా రప్పా' అంటూ రాసి ఉన్న బ్యానర్లు ప్రదర్శించారు. వైఎస్సార్సీపీ శ్రేణుల హల్‌చల్‌తో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అంతకుముందు బేగంపేట ఎయిర్‌పోర్టు వద్దకు ఆయన చేరుకోవడంతో పెద్దఎత్తున వైఎస్సార్సీపీ కార్యకర్తలు అక్కడ హల్‌చల్ చేశారు. దీంతో బేగంపేటలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అంతకుముందు వైఎస్సార్సీపీ కార్యకర్తలు విమానాశ్రయంలోకి ప్రవేశించేందుకు ఒకేసారి యత్నించడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. విధిలేక నేడు కోర్టుకు : సీబీఐ కోర్టు అనుమతితో గత నెల జగన్ యూరప్



పర్యటనకు వెళ్లారు. తిరిగి వచ్చాక కోర్టు ఎదుట హాజరుకావాలని న్యాయస్థానం షరతు విధించింది. యూరప్ నుంచి తిరిగి వచ్చిన జగన్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని లేదా ఆన్ లైన్? ద్వారా హాజరు అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీబీఐ అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్ ఆరేళ్లుగా కోర్టుకు హాజరు కావడం లేదని సీబీఐ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందును జగన్ హాజరు అయ్యేలా ఆదేశించాలని కోర్టును కోరారు. సీబీఐ వాదనను పరిగణలోకి తీసుకున్న సీబీఐ కోర్టు నవంబర్ 21వ తేదీ లోపు నేరుగా విచారణకు రావాలని ఆదేశించింది. దీంతో జగన్ విధిలేని పరిస్థితుల్లో ఇవాళ కోర్టుకు హాజరయ్యారు.

# ఈ నెల 24 నుంచి రైతన్నా, మీకోసం: 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి




ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.

### ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు. "రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చేతిలోనే భవిష్యత్తు, కష్టపడితేనే విజయం మీ సొంతం

2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

### విజయానికి షార్ట్ కట్ లేదు

"పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు. చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు.




ఎంతోమంది తల్లిదండ్రులు స్తోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని" నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

### పిల్లలను విలువలతో పెంచాలి

"విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేశ్ ప్రజాసేవలో బిజీగా ఉండటంతో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేశ్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నాన"ని నారా భువనేశ్వరి తెలిపారు.

# వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు

వాట్సప్ ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు సేవలు అందిస్తున్నామన్న మంత్రి నాదెండ్ల - ఫోన్ నంబర్ కేటాయించినట్లు వెల్లడి

అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీనికి 73373 59375 నెంబర్?ను కేటాయించామని అన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు ఈ నెంబర్?కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్?తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత తన పేరును ధృవీకరించాల్సి ఉంటుందని, అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుందని మంత్రి వెల్లడించారు. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి 3 ఆప్షన్లు ఇస్తారని దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలని, ఆ తర్వాత ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుందని వివరించారు. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుందని మంత్రి నాదెండ్ల తెలిపారు. అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుందని మంత్రి తెలిపారు. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి సమస్య లేకుండా అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్?తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇచ్చినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి రైతులు వేచి ఉండటం, ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా

# అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం




**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** అమావాస్య సందర్భంగా అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ హాజరై కార్యకర్తలతో కలిసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు బాలేశం, వీరేశం, విజయ్ కుమార్, రాము, అశోక్ జీ, వెంకటేశం, కేశవకుమార్, జి.వి. రమణ, బుర్రి యాదగిరి, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ లో దేశంలోనే తొలిసారిగా ఆటో ఎంఆర్ఐ ఫేసింగ్ డివైస్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఆటో ఎంఆర్ఐ ఫేసింగ్ డివైస్ తో విజయవంతంగా వైద్య సేవలు అందించినట్లు శ్రీశ్రీ హెూలీ స్టిక్ ఆస్పత్రి చైర్మన్ వివిఎస్ రామచంద్ర తెలిపారు. భారతదేశంలోనే తొలిసారిగా ఈ డివైస్ సౌకర్యంతో 59 ఏళ్ల మహిళకు వైద్యం అందించి గుండె పనితీరును 60 శాతం మెరుగుపడేలా చేశినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త డివైస్ వినియోగించే వారికి ఎంఆర్ఐ పరీక్షలు చేస్తే సమస్య రాకుండా ఆటో మీటిక్ గా పని చేస్తుందన్నారు. ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రోగికి, వైద్యులకు, అటు వైద్య పరీక్షలు నిర్వహించే వారికి ఎంతగానో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స పొందని మహిళ అంజనీ ని వైద్య బృందం సన్మానించారు. ఈ కార్యక్రమం లో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రవణ్,డాక్టర్ నీల్లేష్, మెడికల్ డైరెక్టర్ సుబ్బారావు, సీఈఓ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# పులుసుమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పురోగతి

### 23 ఇండ్లు మంజూరు, 13 ఇండ్లకు ప్లింత్ బీముల నిర్మాణాలు, 4 రూఫ్ లెవెల్, 3 గ్రౌండింగ్, 3 అన్ గ్రౌండింగ్

### 5గురికి ప్లింత్ బీముల నిర్మాణం పూర్తైన బిల్లులు వచ్చినవి

### పంచాయతీ కార్యదర్శి రాములు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయని పులుసుమామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములు అన్నారు. గ్రామానికి 23 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 13 మంది లబ్ధిదారులు ప్లింత్ బీముల నిర్మాణాలు, 4గురు రూఫ్ లెవెల్ నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని చెప్పారు. గురువారం వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాములు అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. ముగ్గురు లబ్ధిదారులు ముగ్గ వేసుకున్నారని, మరో ముగ్గురు లబ్ధిదారులు ముగ్గ వేసుకోవాల్సి ఉందని స్పష్టం చేశారు. రూఫ్ లెవెల్ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఎంకమ్మగారి మహేశ్వరి, షేక్ సమీన, బేగరి స్వప్న, లంకాల సంధ్యారాణి అని తెలిపారు. 5 గురు లబ్దిదారులు ప్లింత్ బీముల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి లక్ష రూపాయల చొప్పున బిల్లులు వారి అకౌంట్లో జమ అయ్యాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి రాములు కావలి కవిత భర్త భాస్కర్ ఇంటి నిర్మాణం పనులను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం రూ.29.92 లక్షలు





**అక్షరవిజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి హుండీ ఆదాయం రూ.29.92 లక్షలు వచ్చింది. ఇటీవల సింగూర్ నీటిని వదలడం, భారీ వర్షాలతో చాలా రోజుల పాటు దుర్గమ్మ అమ్మవారి ప్రధాన ఆలయం మూసివేసిన విషయం విదితమే. 101 రోజుల అమ్మ వారి హుండీ ఆదాయం రూ.29లక్షల 92 వేల 712 వచ్చింది. గురువారం అమ్మవారి హుండీని ఆలయ కార్యనిర్వహన అధికారి చంద్రశేఖర్, సులోచన, మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పోలీసులు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ కార్యక్రమం ప్రతి గ్రామాన ఘనంగా జరుపుకోవాలని

### ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుఆకుల సుభాష్ ముదిరాజ్



**అక్షర విజేత, గణపురం :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21రోజున మత్స్యకారులందరూ జిల్లా,మండల కేంద్రాలతో పాటు ప్రతి గ్రామాలలో ఘనంగా నిర్వహించుకోవాలని పార్టీలకతీతంగా అన్ని సంఘాలు ఐకమత్యంతో జెండాఎగరవెయ్యాలని ఈ కార్యక్రమలో జిల్లా నాయకులు, మండలనాయకులుముందుండికార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా చూడాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ కోరారు.ఈ కార్యక్రమం అనంతరం మండల జిల్లా అధికారులకు ప్రభుత్వంమే ప్రతిష్టత్మాకంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ కార్యక్రమం అధికారికంగా జరుపాలని వినతి పత్రాలను సంబంధిత అధికారులకు ఇవ్వాలని తెలిపారు.

# అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలి






### ప్రతి ఒక్కరు వివిధ భాషల పట్ల పట్టును సాధించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల, జాతీయ గ్రంథాలయ దినోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో సమావేశ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మహనీయుల మార్గంలో వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రులయ్యారని, భారత ప్రజలకు మంచి రాజ్యాంగాన్ని రూపొందించారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు వివిధ భాషల పట్ల పట్టును సాధించుకోవడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడానికి వీలవుతుందని కలెక్టర్ తెలిపారు. చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరు చిన్నప్పటినుండే ప్రతి ఒక్కరూ కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తు తీసుకువస్తుందని, మన తల్లిదండ్రులకు కూడా గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ మెదలుకోవాలని కలెక్టర్ తెలిపారు. చదువే ఒక ఆయుధంగా మలుచుకొని జీవితాన్ని గొప్పగా తీర్చి దిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. భాష ద్వారానే మన భావాన్ని తెలుపవచ్చని, అందుకే ప్రతి భాష మీద పట్టు సాధించుకోవాలని కలెక్టర్ సూచించారు. మా పెద్దల ద్వారానే నేను కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటును నేర్చుకున్నానని, ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ ˇందర్భంగా బాలల హక్కులపై ప్రతిజ్ఞ డి డబ్ల్యూ ఓ కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా వ్యాసరచన, రంగోలి, మెహందీ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్ లది ప్రత్యేక చొరవ

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు

### రైతుల సమస్యలు తెలిసిన వాడిని

### మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర ప్రభాకర్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్ర ప్రభాకర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్ర ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డిది, ఆర్ టి ఏ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ లది ప్రత్యేక చొరవ ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గెలుపు కోసం కృషి చేశానని అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఏ పదవి ఇచ్చిన బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు. నా రాజకీయ గురువు గడ్డం ప్రసాద్ కుమార్ అని, ఆయన అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు.విద్యార్థిగా ఉన్నప్పుడే తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనే వాడినని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుమారు 17 సంవత్సరాల నుండి రాజకీయాలలో కొనసాగుతున్నానని, సిద్ధలూరు గ్రామ స్వామి వివేకానంద యూత్ ప్రెసిడెంట్ గా పనిచేసిన అనుభవం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండల జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వయంగా నేను రైతునని రైతు సమస్యలను తెలిసినా వ్యక్తినని, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినావెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. రైతులందరితో సమన్వయంతో ఉండి రైతు సమస్యలు పరిష్కరిస్తానని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం వద్ద చెత్త తొలగించాలి'



అక్షర విజేత బెల్లంపల్లి : బెల్లంపల్లి రైల్వే స్టేషన్ ఏరియాలోని అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఉన్న చెత్తను తొలగించాలని మాదిగ హక్కుల దండోరా నాయకులు కోరారు. ఈ మేరకు %వీఎణ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలక రాజనర్సు ఆధ్వర్యంలో రైల్వే ADEN గోపికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న మురికి కాలువలో చెత్తని తీసి విగ్రహం వద్ద వేస్తున్నారని మండిపడ్డారు. నాయకులు అరుణ్, గోగర్ల శేఖర్ పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితునికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన చేను మొగిలి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మొగిలి చిన్ననాటి స్నేహితులు 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత నందించారు. మృతుడుమొగిలి కుమార్తె సరితకు రూ.5 వేలతోపాటు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు.మొగిలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామనిఈ సందర్భంగా స్నేహితులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాళ్ల రంగయ్య,నాగపురి శ్రీనివాస్ గౌడ్, దుర్గం రవీందర్ గౌడ్,ఎం అన్నపూర్ణ, ఝాన్సీ,తిరుపతిరెడ్డి, రాందేవ్,కట్టంగూరిరాజగోపాల్ రెడ్డి,బొడిగ సదయ్య గౌడ్, ఒల్లాల రాంబాబు గౌడ్,ల్యాదల్లా శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వనిగళ్ళ సరస్వతిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు



**అక్షర విజేత ఖమ్మం:-** తొలి తరం ఉద్యమ కారులు కీర్తి శేషులు వనిగళ్ళ నరసింహారావు వారి సతీమణి సరస్వతి ని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు. స్థానిక టి ఆర్ ఆర్ హాస్పిటల్ నందు కాలు సర్జరీ చేపించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ పాత్రికేయులు తెలంగాణ విఠల్ అమ్మ వారి ని పరామర్శించి ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో శెట్టి రంగారావు మరియు దేవిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో సేవ చేయాలి

### విజయవంతంగా కొనసాగుతున్న ఎన్ ఎస్ ఎస్ శిబిరం






**అక్షరవిజేత,పాపన్నపేట :** అంకితభావంతో సేవ చేయాలని ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ ప్రోగ్రాం అధికారి జూలకంటి శ్రీనివాస్ సూచించారు. సైకాలాజిస్ట్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి వెళ్లిన, ఉన్న ఊరిని మరవద్దన్నారు. సేవ లో అంకిత భావం ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థి కౌన్సిలర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడికి గురికాకుండా టెలిమానస్ ఉపయోగపడుతుందన్నారు. జువాలజీ లెక్చరర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శారీరక మానసిక రుగ్మతలకు గురికావద్దన్నారు. తెలుగు లెక్చరర్ నవీన్ మాట్లాడుతూ కళాత్మకత వాలంటీర్లకు తప్పనిసరి అని పేర్కొన్నారు. రాష్ట్ర జాతీయ క్యాంపులకు వెళ్ళాలి అంటె వాలీటర్లకు ఏదో ఒక కల తప్పనిసరి అని తెలియ జేశారు. రాత్రి ఆట పాటలతో ఎన్ ఎస్ ఎస్ క్యాంపును అలరించారు. పిఓ జూలకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

# కార్తీక బహుళ అమావాస్య సందర్బంగా వివిధ గోశాలలకు దాణా వితరణ కార్యక్రమం

### శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం :** కార్తీక బహుళ అమావాస్య తిథిని పురస్కరించుకొని ఈరోజున శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో నగర పెద్దలు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, స్థానిక దాల్ మిల్ యజమానులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ.64,000=00ల విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.47,000/-, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల వారికీ రూ 15000/-, శ్రీ గుంటి మల్లేశ్వర స్వామి గోశాలకు రూ.2,000/- విలువ గల బెల్లంబాక్స్ లు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్తో పాటు సభ్యులు మరియు గోభక్తులు, మహిళా భక్తులు తదితరులతో పాటు ఆయా గోశాలల భాద్యులు శ్రీ ఓం నారాయణ గారు, కేసా హనుమంతరావు, శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు, దాతలందరకు, గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్యులు అందించినారు.

# రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, అంగోత్ రెడ్యా నాయక్ ల ప్రత్యేక చొరవ**

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు**

**ఎడ్ల, మేకల బజార్ ఏర్పాటుకు కృషి చేస్తా**

**స్వయంగా రైతును రైతుల సమస్యలు తెలిసిన వాడిని**

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగోత్ రాజు నాయక్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించినందుకు శాసనసభాపతికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంగోత్ రాజు నాయక్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంగోత్ రాజు నాయక్ మీడియాతో మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించడంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంగోత్ రెడ్యా నాయక్ ప్రత్యేక చొరవ ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గెలుపు కోసం కృషి చేశానని అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఏ పదవి ఇచ్చిన బాధ్యతగా నిర్వహిస్తానని అన్నారు. నా రాజకీయ గురువు గడ్డం ప్రసాద్ కుమార్ అని, ఆయన అడుగుజాడల్లో నడుస్తానని అన్నారు. సుమారు 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్నానని, స్వయంగా నేను రైతునని రైతు సమస్యలను తెలిసినా వ్యక్తినని, రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే మార్కెట్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రస్తుతం ఎడ్ల, మేకల బజార్ స్థలం తక్కువగా ఉండడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, స్పీకర్ సహకారంతో ఐదు ఎకరాల స్థలంలో ఎడ్ల మేకల బజారు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. రైతులందరితో సమన్వయంతో ఉండి రైతు సమస్యలు పరిష్కరిస్తానని, కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే



పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

# వంద శాతం ఫలితాలే లక్ష్యంగా ముందుకు పోతున్నాం







**కిష్టాపురం గురుకులంలో పేరెంట్స్ మీటింగ్.**

**తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడిన ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాములు.**

**అక్షర విజేత ఖమ్మం:-** మధిర కృష్ణాపురం లో గల తెలంగాణ సాంఘి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల ముదిగొండ లో గురువారం 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పి టి యం (పేరెంట్ టీచర్ మీటింగ్) నిర్వహించారు. తల్లిదండ్రులకు పిల్లల విద్యా ప్రగతిని సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు వివరించారు. పిల్లలు ఏ సబ్జెక్టులో వెనకబడుతున్నారో వారికి చేస్తున్న ప్రత్యేక బోధన గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ తేజావత్ రాములు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులందరూ గురుకుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పిల్లల అభివృద్ధియే గురుకుల అభివృద్ధి అని తెలిపారు. పిల్లలు స్వశక్తితో ఎదగడంలో ఉపాధ్యాయులు చొరవ తీసుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం జరగబోవు 10వ తరగతి వార్షిక పరిస్థితుల్లో విద్యార్థులు పరిపూర్ణంగా ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు సంసిద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ ఐనాల సైదులు విద్యాసంబంధ ప్రత్యేక కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ఆసక్తి ఉన్న సబ్జెక్ట్స్ లోనే ఉన్నత విద్య చదివించాలని సూచించారు. తల్లిదండ్రులకు ఇష్టమైన గ్రూపులు కాకుండా పిల్లలకు ఇష్టమైన సబ్జక్ట్స్ తీసుకునే స్వేచ్ఛను ఇవ్వాలన్నారు. ప్రతి కోర్సు విలువైనదే అని ఆయా రంగాల్లో విద్యార్థుల ఇష్ట ఇష్టాలను పరిగణలోకి తీసుకొని వారికి ఇష్టం వచ్చిన కోర్సులో చేరేలా తల్లిదండ్రులుప్రోత్సహించాలన్నారు. ప్రత్యేకంగా వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఏ కోర్సు చేయాలని విషయమై కెరీర్ గైడెన్స్ ఇచ్చారు. కార్యక్రమంలో హౌస్ మాస్టర్స్ రావిరాల



బుచ్చయ్య , పి వి.అంజయ్య లు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని వెల్లడించారు. అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులు బొక్క నాగేశ్వరరావు గణితంలో వెనుకబడిన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తర్ఫీదు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులు ఎస్.కె..లాల్ సైదులు, రేణుక, సలీం , శ్యామ్ సన్, కృష్ణమూర్తి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న ఏఐసీసీ కో- ఆర్డినేటర్ డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** కార్తీకమాసం మార్గశిర చివరి అమావాస్యను పురస్కరించుకుని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారిని గర్భాలయంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. రవి శేఖర్ రెడ్డి అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసీ అమ్మవారి అనుగ్రహాన్ని ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమములో పాపన్నపేట మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు పి చందన-ప్రశాంత్ రెడ్డి, నాగరాజు, భరత్ కుమార్, బోరింగ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే డెయిరీ ఏర్పాటు చేస్తున్నాం పరకాల ఎమ్మెల్యే రేవూరి...





**అక్షర విజేత/హనుమకొండ :** గురువారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల మహిళా పాల డైరీ పై అధికారులు మరియు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ కార్యవర్గ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని అన్నారు.మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదని,మహిళల ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు.పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు.డైరీలో సభ్యుల సంఖ్య పెరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.


## చాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం నూతన కార్యవర్గాన్ని అభినందించిన మంత్రి తుమ్మల





**అక్షర విజేత ఖమ్మం:-** ఛాంబర్ ఆఫ్ కామర్స్ ,ఖమ్మం కు నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి సోమ నర్సింహారావు (జీ వై. నరేష్ ), ఉపాధ్యక్షుడు బత్తిన నర్సింహారావు (బిన్), కోశాధికారి తల్లాడ రమేష్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి చాంబర్ కొత్త కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఖమ్మం వ్యాపారాభివృద్ధికి ,వాణిజ్య రంగాల అభివృద్ధికి ఛాంబర్ కీలకపాత్ర పోషిస్తుందని, కొత్తగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులు మరింత సేవాభావంతో పని చేసి వ్యాపార వర్గాల సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. నూతన పాలక వర్గ సభ్యులు తమను ఆశీర్వదించిన మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వ్యాపార వేత్తల కోసం పారదర్శకతతో, నిబద్ధతతో పని చేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే తుమ్మల యుగంధర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గాన్ని యుగంధర్ అభినందించడం జరిగింది.

## పొగ మంచు వేళ జాగ్రత్తలు అవసరం ఎస్సై సిద్ధ దుర్గా రెడ్డి



**అక్షర విజేత, కంగ్టి:** మండలంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పౌరులు, ప్రయాణికులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కంగ్టి ఎస్ఐ దుర్గారెడ్డి సూచించారు. ఉదయం పూట కనిపించే ఘనమైన మంచు కారణంగా విజిబిలిటీ తగ్గిపోవడంతో రహదారులపై ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అత్యవసర కారణం తప్పితే ఉదయం ఎనిమిది గంటలలోపు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. మంచు ఎక్కువగా కురిసే సమయంలో తప్పనిసరిగా వాహనాల హెడ్‌లైట్లు ఆన్‌లో ఉంచడం, వేగాన్ని తగ్గించడం, రహదారిపై దూరం పాటించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ దుర్గారెడ్డి సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారి మార్గంలో ప్రయాణించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని, నియమ నిబంధనలు పాటిస్తేనే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## వందేమాతరం సామూహిక గీతాలాపన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు అక్షర విజేత :** డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులను ఆర్థికంగా, రాజకీయంగా అణచివేయాలని చూస్తే ఊరుకునేది లేదు సావనపల్లి రాకేష్

**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో గురువారం సామాజిక ఉద్యమకారుడు ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలములో కాంగ్రెస్ అధికార పార్టీ అగ్రవర్ణ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దళితులు లబ్ధిపొందకుండ కుట్ర రాజకీయాలు చేయడం సరైంది కాదన్నారు,దళితులను ఆర్థికంగా, రాజకీయంగా అణచివేయాలని చుస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు, వ్యక్తి గత స్వార్థ రాజకీయ లబ్ది కోసం పార్టీలు మారుకుంటూ పేదప్రజలను బానిసలుగా చూడడం, దళిత ఎమ్మెల్యే ప్రాతినిథ్యం వహిస్తున్న




మానకొండూర్ నియోజకవర్గంలో దళిత నిరుపేద కుటుంబాలకు చెందిన వారిపై అగ్రవర్ణ నాయకులు కుట్రలు చేయడం చాలా సిగ్గు చేటని అన్నారు, ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ నిరుపేద దళిత కుటుంబాలకు న్యాయం చేయడానికి కృషి చేయాలనీ కోరుతూ లేనియెడల రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పడానికి దళితులను ఏకం చేసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన యూత్ లీడర్ ఎండి వాజిద్ (చంటి )జన్మదిన వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం :** నగరంలోనీ శుక్రవార పేట ప్రాంతానికి చెందిన యూత్ లీడర్ ఎండీ వాజిద్ (చంటి) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవార పేట సెంటర్ నందు యువకులు కేక్ కట్ చేసి చంటి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సుమారు వందమంది యువకులు చంటి పుట్టినరోజు సందర్భంగా తలసేమియా పిల్లలకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ... పుట్టినరోజు వేడుకల పేరుతో ధనం వృధా చేయకుండా, తోటి వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు నా పుట్టినరోజు నా రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెపారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు మున్నా, అజిమ్, అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## కోతకాలపు కృతజ్ఞతార్పణల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి...









**అక్షర విజేత హన్మ కొండ/గీసుకొండ :** గురువారం గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలోని తెలుగు బాపిస్టు చర్చిలో నిర్వహించిన కోతకాలపు కృతజ్ఞతార్పణల పండుగ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ నిర్వాహకులు ఎమ్మెల్యే కి శాలువాతో ఘనంగా సన్మానించారు.

అక్షర విజేత



# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ళ మండలం కౌకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి భాను ప్రకాశ్ మాట్లడుతూ 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుంది కావున , బాల్య వివాహాలు జరిపితే 1 లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుంది, బాల్య వివాహానికి సహకరించిన ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. గ్రామ స్థాయిలోని అధికారులు బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్టు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని చెప్పారు. సూపర్వైజర్ శకుంతల మాట్లడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహం జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఎస్ పి కి జయంతి ఆహ్వానం



**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా మాంగ్ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో తేది 23.11.2025, ఆదివారం రోజున, గుడిహత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించుకుంటున్న, జిల్లా స్థాయి లహుజీ రాఘోజి సాళ్వె వారి 231 వ జయంతి ఉత్సవంలో ఒక ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా కోరుతూ, అదిలాబాద్ జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ ఐ పి ఎస్, ని ఆహ్వానించడం జరిగింది. ఎస్ పి ,మన ఆహ్వానాన్ని స్వీకరించి తప్పకుండా లహుజీ జయంతి ఉత్సవంలో హాజరవుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడేకర్ పరశురామ్ మాంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షులు, వాగ్మారే అంకుశ్ మాంగ్, ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు గోత్మక్లె నగేష్ మాంగ్ ఈ జయంతి ఉత్సవంలో అందరు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

# భేటీ బచావో -భేటీ పడవో




**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ లోని ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ హై స్కూల్ లో భేటీ బచావో భేటీ పడవో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహల పై అవగాహనా నిర్వహించడం జరిగింది ఈ కార్యమనికి ముఖ్య అతిథిగా ఐ.సి. డి.ఏస్ సూపర్ వైజర్ ఎం. వెంకటమ్మ హాజరై అమ్మాయిలకు చిన్న వయసు లో వివాహం చేయడం చట్టరీత్యా నేరం అని ఆమె వివరించారు అంతే కాకుండా బాల్య వివాహాలు జరిపిన తల్లి తండ్రులకు వివాహ కార్యక్రమంలో పెద్దలుగా తీసుకున్నటువంటి వారిపై మరియు పురోహితులపై కూడా చర్యలు ఉంటాయని అవగాహనా కలిపించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె విదర్థుల చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఏన్.జి.ఓ. అలియాసుల్తానా. స్కూల్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి స్కూల్ టీచర్స్ అలాగే అంగన్వాడీ టీచర్లు నుశ్రత్ బేగం. నాగాజోతి. నందిగామ. భారతమ్మ కవిత కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లిలో దళితులను ఆలయ ప్రవేశం చేయించండి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశాలు.

ఎల్లంపల్లిలో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం పట్ల స్పందన.

గ్రామ నడిబొడ్డులో సమావేశం, సహపంక్తి భోజనాలు పెట్టండి.



**అక్షర విజేత షాద్నగర్ :** ఎల్లంపల్లిలో దళిత ఎర్ర రాజశేఖర్ హత్య నేపథ్యంలో మరో సంచలన వ్యవహారం తెరపైకి వచ్చింది. గ్రామంలో దళితులు ఆలయ ప్రవేశం లేదని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వెంటనే అక్కడ జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ స్థానిక ఆర్డీఓ సరిత తదితరులతో మాట్లాడుతూ గ్రామంలో దళితుల ఆలయ ప్రవేశం కార్యక్రమాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎల్లంపల్లి గ్రామం నడి బొడ్డులో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి ఇంకా సర్పంచ్ భోజనాలను కూడా పెట్టాలని ఆదేశించారు. ఆరోజు ఆలయ ప్రవేశం జరగాలని అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి చైర్మన్ ఆదేశించారు. ఇప్పటివరకు రాజశేఖర్ హత్యోదంతం సంచలనం బ్రేక్ ఎత్తిస్తుండగా మరోసారి గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం లేదన్న విషయం తెలుసుకొని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ అవాక్కయింది. గ్రామంలో చాలా ఎక్కువగా కులాల పట్టింపు ఉందన్న విషయాన్ని కమిషన్ గ్రహించింది. చైర్మన్ వెంకటయ్య వెంటనే నిర్ణయం తీసుకొని అధికారులను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ దళితమానవీయ విలువలకు అద్దంపట్టే చిత్రాలు రావాలి

# మానవీయ విలువలకు అద్దంపట్టే చిత్రాలు రావాలి



గ్రేహౌండ్స్ ఎస్పీ వెంకటేశ్వర్లు

**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** మానవీయ విలువలకు అద్దంపట్టే చిత్రాలు మరిన్ని రావాలని, వంతు లఘు చిత్రం చూసి ఎంతో భావోద్వేగానికి లోనయ్యా నని గ్రేహౌండ్స్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఏ వెంకటేశ్వర్లు తెలిపారు. వంతు లఘుచిత్ర దర్శకనిర్మాత డాక్టర్ రావుల మోహన రెడ్డి, నటు లు పి.సి.ఆదిత్యలను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రం చూసి ఎంతో భావోద్వేగానికిలోనయ్యానని కన్న పిల్లలను నమ్మి తల్లిదండ్రులు తమ ఆస్తుల్ని పిల్లలకు ఇచ్చిన తర్వాత ఆ పిల్లలు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యంగా చూస్తే వీధులపాలు చేస్తే ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో వంతు చిత్రం ద్వారా కళ్ళకు కట్టినట్టు చూపించిన దర్శకనిర్మాత డాక్టర్ రావుల మోహన రెడ్డి ఎంతైనా అభినందనీయుడని అన్నారు. తెరపై కనిపించే ఏకైక పాత్రలో తండ్రిగా విలక్షణ దర్శకుడు సహజ నటుడు డాక్టర్ పి సి ఆదిత్య నటన అద్భుతమని ప్రశంసించారు. ఎస్పీ వెంకటేశ్వర్లు తమను సన్మానించడం పట్ల నటులు పీసీ ఆదిత్య, దర్శకులు రావులమోహన్ రెడ్డిలు సంతోషం వ్యక్తం చేశారు.


# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి




రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని.





3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం.

గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్.

**అక్షర విజేత ఖమ్మం:-** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ**

గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు. పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతో మాట్లాడుతూ**

గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని, ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి, రాంబాబు, ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవితానికి వెలుతురునిస్తూ భవిష్యత్ కు దారి చూపెట్టేవి గ్రంధాలయాలు



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్







**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** గ్రంధాలయాలు జీవితానికి వెలుతురు ఇస్తూ భవిష్యత్తు కు దారిని చూపిస్తాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంధాలయ కేంద్రంలో నిర్వహించిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, గ్రంధాలయ చైర్మన్ వంగవేటి రామారావు, కార్యదర్శి బాలమ్మ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారికి గ్రంధాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని వాటిని సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్ లో స్థిర పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రంధాలయంలో వార్త పత్రికలు, కథల పుస్తకాలు, నావెల్స్ చదివి జ్ఞానాన్ని పెంపొడించుకోవాలని అలాగే ప్రతి రోజు 5 పేజీలు చదివి అలవాటు గా మార్చుకోవాలని కోరారు. ఆదునాతన సౌకర్యాలతో నూతన భవనం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అనంతరం గ్రంధాలయం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాసం పోటీ, చిత్ర లేఖనం పోటీలలో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లక్ష రూపాయల చెక్కును విరాళంగా గ్రంధాలయముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ రెడ్డి, రంగారావు, విజయభాస్కర్, సృజన, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, గడ్డం వెంకన్న, రుద్రంగి రవి, నరేష్ పిళ్ళై, తదితరులు హాజరైనారు.

# కార్తీక మాస చివరి అమావాస్య సందర్భంగా శ్రీ బగలాముఖి శక్తి పీఠంలో ప్రత్యేక పూజలు.!




ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎంపీ మధు యాస్కి గౌడ్.!!






వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ స్వరూప రాణిరమేష్ గుప్తా కుటుంబ సభ్యులు.!!!

**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం భారతదేశ నలుమూలల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలాముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్కవిశిష్టలు తెలుసుకొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం ప్రజలు భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోవడం కోసం రావడం జరుగుతుంది అమ్మవారి ప్రీతి పాత్రమైన రోజు కార్తీక మాసం చివరి అమావాస్య కావడం సందర్భంగా శ్రీ భగలాముఖి అమ్మవారి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అమ్మవారి ప్రాంగణంలోని యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా ఆలయ భూదాత పబ్బస్వరూప రమేష్ గుప్తా పలువురు భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం పాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ పండితులు కామారెడ్డి ఆంజనేయ శర్మ అర్చకులు కమలేష్ పండిట్ శర్మ ఆధ్వర్యంలో భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన పంచామృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూర్ణాహుతితో విశేష పూజలతో ముగించారు వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు కార్తీకమాసం చివరి అమావాస్య సందర్భంగా మాజీ ఎంపీ మధు యాస్కీగౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారుఆలయ ప్రాంగణంలో కీర్తిశేషులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త వారి స్మారకార్థం కుటుంబ సభ్యులు పబ్బ స్వరూప రమేష్ గుప్త పబ్బ స్వాతి మహేష్ గుప్తా రమాదేవి తిరుపతిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని వచ్చిన భక్తులకు వివిధ రకాల తో తయారు చేసిన అన్నదానం వితరణ చేశారు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరించారు భక్తులకు షామియానాలు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులుశాస్త్రుల పురుషోత్తమ శర్మ వెంకటరమణ శర్మ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ పబ్బా మహేష్ గుప్తా పత్రాల శ్రీనివాస్ గౌడ్ మరియు వ్యాపారవేత్త రంగా సురేష్ గుప్తా శ్రీకాంత్ గుప్తా, నందకుమార్ లక్ష్మీ నరసయ్య బాసంపల్లి పోచగౌడ్ కొండల్ బి.రామాగౌడ్ త్రినేష్ గౌడ్ యం. రాజు అశోక్ నవీన్ రమేష్ రాజీపేట రాములు, కిషన్ పీఎంజి యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కోలాహలంగా మారింది కిలోమీటర్ మేర ట్రాఫిక్ వల్ల వాహనాలు నిలుపుకొని భక్తులు నడుచుకుంటూ అమ్మవారి ఆలయానికి వచ్చారు ఆలయం తరపున వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించారు మహిళా భక్తులు బెంగళూరు చెన్నై హైదరాబాద్ తదితర సుదిరా ప్రాంతాల నుండి అమ్మవారి దర్శన నిమిత్తం రావడం జరిగింది

# మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

రంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వెన్షన్

విద్యార్థినీల నినాదాలతో దద్దరిల్లిన చేవెళ్లే

భారీ ర్యాలీ నిరహించి కన్వెన్షన్ నిర్వహించడం జరిగింది

ూఖీ× కేంద్ర కమిటీ సభ్యురాలు మమత

రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్






**అక్షర విజేత, చేవెళ్ల :** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మమత అన్నారు గురువారం రోజున చేవెళ్ల లోభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ ఎస్ఎఫ్ఐజరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మమత హాజరై మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని అగ్రహం వ్యక్తం చేసారు షి టీమ్స్ ఎక్కడ కూడా సరిగ్గా పని చేయడం లేదని మహిళల పై హత్యచారాలు రోజు రోజు కి పెరిగి పోతున్నాయి అని వాటిని అరికట్టడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా హత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయి భేటీ బచావో బేటి పడావో అని నినాదాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు పనికి వస్తున్నాయి కానీ నిజంగా జరిగే దుర్మార్గాలను అరికట్టడంలో ఏమాత్రం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేకుండా వ్యవహరిస్తున్నాయా అన్నారు కళాశాలలో మహిళలపై ర్యాగింగ్ ఘటనలు ప్రతిరోజు చూస్తున్నాము ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో హత్యాచారం జరుగుతున్న కానీ వాటిని పెట్టడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు సంక్షేమ హాస్టల్ వసతివి హాల్లో ఉన్న విద్యార్థినిలకు నేర్పించండి ప్రభుత్వాన్ని కోరారు వారికి అండగా ఉంటూనే ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్దం కాపాడుకుందాం స్కూటీల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్ వసతి గృహా లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు విధులను కేటాయించడంలో పూర్తిగా విఫలమైంది కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాశయ్య కరుణ చేయడం సరికాదన్నారు అనంతరం జిల్లా కన్వెన్షన్ కమిటీ 10 మంది సభ్యులతో ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా జిల్లా కో కన్వీనర్- అంబిక, కీర్తన, కమిటీ సభ్యులు, అమ్ములు, అక్షిత, మానస, నందిని, నవమి, మౌనిక, ప్రియా, లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె వై ప్రణయ్, బి. శంకర్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు , శ్రీకాంత్, తరంగ్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు, శ్రీనివాస్ , సహాయ కార్యదర్శి, చరణ్ గౌడ్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, సింధు, వంశీ,ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష కార్యదర్శు , ఇర్ఫాన్, మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యులు యశ్వంత్, పవన్ కుమార్, విష్ణు, నవీన్, విష్ణు గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రేమ వివాహాలు నేరం కాదు

మానవ మృగాలను వదిలిపెట్టె ప్రసక్తే లేదు.

ఎర్ర రాజశేఖర్ హత్యపై పూర్తిస్థాయి విచారణ జరిపిస్తాం.

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

ఎల్లంపల్లి గ్రామంలో హత్యకు గురైన రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ.

తక్షణ సాయం కింద రూ. 50వేల చెక్కు అందజేత.

అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వ సహకారమందేలా చూడాలని ఆర్డీఓకు ఆదేశం.

బాధిత కుటుంబానికి రెండు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.

ఎర్ర రాజశేఖర్ హత్యను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ.





**అక్షర విజేత షాద్నగర్ :** సమాజంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం నేరం కానే కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కును అదేవిధంగా పూర్తి స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని కుల ద్రహంకారంతో దళితుడు ఎర్ర రాజశేఖర్ ను హత్య చేయడం అత్యంత దారుణమని దీనిపై ప్రభుత్వం అత్యంత కఠిన చర్యలు తీసుకుని బాధితులకు అండగా నిలబడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎస్సీ విభాగం కాంగ్రెస్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, యువ నాయకుడు జాంగారి రవి, సీనియర్ నేత ఎర్రోళ్ల జగన్ సింగపాగ అనిల్ కుమార్ నాగి సాయిలు బొరిగి నరేందర్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, కొమ్ము కృష్ణ తదితరుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, యువ నేత కేకే కృష్ణ బీసీ సెల్ అధ్యక్షుడు జాకారం చంద్రశేఖర్ ఎల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్ తదితరులు ఎమ్మెల్యే వెంటా గ్రామాన్ని సందర్శించారు. రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటాం. హత్యకు గురైన దళితుడు ఎర్ర రాజశేఖర్ కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వేలపల్లి శంకర్ స్పష్టం చేశారు. రాజశేఖర్ తండ్రి మల్లేష్, భార్య వాణి తదితర కుటుంబ సభ్యులతో ఆయన గ్రామంలో సమావేశం అయ్యారు. ఆ కుటుంబానికి తన సొంతంగా 50వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం అందజేశారు. అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్లు అందేలా చూడాలని ఆర్డీఓ సరితకు ఫోన్లో ఆదేశించారు. వెంటనే గ్రామాన్ని సందర్శించి వారికి ఉన్న సమస్యలు ప్రభుత్వపరంగా అన్ని తీర్చాలని వీరికి బ్యాంకు ఖాతా లేదని దానిని వెంటనే తెరిపించి వారికి బెనిఫిట్ సందేలా చూడాలని ఆర్డీఓకు ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆదేశించారు. సమాజంలో ఇలాంటి చర్యలను ఎవరు హర్షించరని ఒక దళితుడు ప్రేమించాడని అతన్ని ఘోరంగా చంపడం సభ్య సమాజం తలదించుకునే చర్య అని అన్నారు. సమాజంలో తనకు నచ్చిన విధంగా ప్రేమించడం తప్పు కాదని ఇద్దరు పరస్పరం ప్రేమించుకున్నప్పుడు ఆ తప్పు ఒకరిపై నెట్టి అతని చంపడం హేయమైన చర్యని ఖండించారు. రాజ్యాంగంలో అందరికీ పూర్తి స్వేచ్ఛ ఉందని ప్రేమించుకోవడం నేరం కానే కాదని ఆ మాటకొస్తే తన ఇంట్లో కూడా సభ్యులు ప్రేమ వివాహం చేసుకున్నారని సమాజంలో ఎంతోమంది ప్రేమ వివాహాలు చేసుకుని ఎంతో అన్యోన్యంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎర్ర రాజశేఖర్ ను హత్య చేసిన వారిని పోలీసులు వెంటనే పట్టుకొని ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగిందని వారికి కోర్టులో శిక్ష పడేవిధంగా కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధికార యంత్రాంగం సహకరిస్తుందని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. వాడికి ఊరే తెలియదు సారూ. చనిపోయిన తన కొడుకు ఎర్ర రాజశేఖర్ కు ఊరే సరిగా తెలియదని అతను షాద్ నగర్ లో ఏవో చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని 30 ఏళ్ల క్రితమే ఊరు విడిచిపెట్టి వెళ్లిపోయామని ఈ మధ్యకాలంలో తాను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి రిటైర్ అయ్యాక ఇల్లు కట్టుకొని ఊర్లో ప్రశాంతంగా ఉందామని భావించామని ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని రాజశేఖర్ తండ్రి మల్లేష్ ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆర్థికంగా భూముల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ప్రభుత్వం తగిన దృష్టితో తనకు న్యాయం చేయాలని హంతకులను కఠినంగా శిక్షించాలని తండ్రి ప్రాధేయపడ్డారు. తన కుమారుడి దినాల కార్యక్రమాల కోసం తన చిన్న కుమారుడు చంద్రశేఖర్ ఊరికి రప్పించాలని అతనికి ప్రభుత్వం అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ అధికారులు నాయకులు తన కుటుంబాన్ని రక్షించాలని మల్లేష్ ఎమ్మెల్యే ఎదుట ప్రాదేయపడ్డారు..చంద్రశేఖర్ కు రక్షణ కల్పిస్తాం. గ్రామానికి చెందిన ఇతర కులానికి చెందిన అమ్మాయి భవానీని వివాహం చేసుకున్న చంద్రశేఖర్ కు అతని కుటుంబానికి అందరికీ రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదని పోలీసులకు ఇదివరకే తాను ఆదేశించినట్లు తెలిపారు. దిన వారాల కోసం చంద్రశేఖర్ గ్రామానికి వస్తే వారికి పూర్తిస్థాయిలో అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం నాయకులు బాదేపల్లి సిద్ధార్థ, జంగారీ రవికి సూచించారు. కష్టకాలంలో ఈ కుటుంబానికి అండగా ఆసరాగా నిలబడాలని వీరికి ప్రభుత్వం తరఫున అందే ప్రతి సహాయంలో దగ్గర ఉండి మరి చూసుకోవాలని స్థానిక కాంగ్రెస్ నేత జంగారీ రవికి ఆదేశించారు. అనంతరం 50 వేల రూపాయల చెక్కును మృతుడి భార్య వాణి అదేవిధంగా తండ్రి మల్లేష్ చేతుల మీదుగా ఎమ్మెల్యే చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కరొల్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి తాలూక యువ నేత జాంగారి రవి, ఎస్సి సెల్ సీనియర్ నేత ఎరోళ్ళ జగన్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్ , ఫరూఖ్ నగర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగి సాయిలు, కొందూర్గ్ ఎస్సి సెల్ అధ్యక్షుడు బోరిగే నరేందర్ , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బాబర్ అలీ ఖాన్,రఘు నాయక్, కృష్ణ రెడ్డి, తిరుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, యువ నేత కేకే కృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు జాకరం చంద్ర శేఖర్, ఏల్లం పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్, నేతలు రవీందర్ రెడ్డి, కుర్వా బాలరాజు , మామిడి జగన్ రెడ్డి, మహేష్ , గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వేణు గోపాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు కట్ట వెంకటేష్ గౌడ్ ,ఖదీర్, ముబరక్, అంబటి రాజు, వెంకటేష్ గుప్త, అబ్దుల్ సాజిద్, లింగారెడ్డి గూడ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సూర్యాపేట 2 టౌన్ పోలీస్







ఎస్పీ కె నరసింహా ఐపిఎస్

**అక్షర. విజేత సూర్యాపేట ప్రతినిది :** ఆదేశాల మేరకు సూర్యాపేట డి.ఎస్.పి ప్రసన్న కుమార్ సూర్యాపేట టౌన్ సి ఐ వెంకటయ్య ఎస్సై శివ తేజ ఈ చిత్రానికి ఎస్సైసురేష్, 60 ఫీట్ రోడ్ లోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ లో షీ టీమ్స్, ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో విద్యార్థిని, విద్యార్థులకు, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎస్ఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.లి సైబర్ మోసాలపైలి1930లి టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ అన్నప్ప సాగర్ రెడ్డి, ఇంచార్జి సత్యనారాయణ రెడ్డి, కానిస్టేబుల్ శివరాం, హోమ్ గార్డ్ లింగన్న,కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, సత్యం,చారి,కృష్ణ,గురులింగం, నాగార్జున, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజశేఖర్ హత్య లో పోలీస్ పాత్ర పై విచారణ జరపాలి





నిందితునికి సహకరించిన ఏఎస్ఐ శ్రీరాములు , షాద్నగర్ ఎస్సై శ్రీకాంత్, మొయినాబాద్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లపై కేసు నమోదు చేసి, ఉద్యోగం నుంచి తొలగించాలి.

బాధిత కుటుంబానికి మూడెకరాల భూమి, 50 లక్షల రూపాయల నష్టపరిహారం , కులోన్మాద పరువు హత్య గావించబడ్డ రాజశేఖర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, ఆ కుటుంబప్రాణ రక్షణకు ప్రభుత్వమే ఉచిత లైసెన్సుడు గనులు ఇవ్వాలి.

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను ఉరితీయాలి.

ఈ హత్యపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరగాలి.

రౌండ్ టేబుల్ సమావేశంలో షాద్నగర్ మాదిగ ఐక్యవేదిక నాయకుల డిమాండ్.

**అక్షర విజేత షాద్నగర్ :** షాద్నగర్ మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది, బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజశేఖర్ కులోన్మాద పరుహత్య ప్రత్యక్షంగా పరోక్షంగా ఉన్న సూత్రధారులు పాత్రధారులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా ఈ పరువు హత్యలు పోలీస్ పాత్ర పై విచారణ జరపాలని నిందితునికి సహకరించిన ఏఎస్ఐ శ్రీరాములు షాద్నగర్ ఎస్సై శ్రీకాంత్ మోయినాబాద్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి లపై కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు, పరువు హత్య కావింపబడిన రాజశేఖర్ కుటుంబం రోడ్డున పడ్డదని ప్రభుత్వం తక్షణమే ఆ కుటుంబానికి మూడెకరాల భూమి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని హత్య చేయబడ్డ మృతుడి రాజశేఖర్ భార్య కు, ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ప్రభుత్వం ఉచిత నివాస స్థలాన్ని ఇవ్వాలని, ప్రేమ వివాహం చేసుకున్న ఎర్ర చంద్రశేఖర్ మరియు భవానీలకు నిందితుల నుంచి ప్రాణహాని ఉన్నందున ప్రభుత్వమే ప్రాణరక్షణకు ఉచిత లైసెన్స్ గనులను ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఈ హత్య కేసు విషయంలో జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపి, ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు అంతే కాకుండా కులాంతర మతాంతర వివాహం చేసుకున్న ప్రేమ జంటలకు ప్రభుత్వం చట్టం తీసుకురావాలని ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. షాద్నగర్ నియోజకవర్గం లో అన్ని పార్టీలలో దళితులుగా మనమే ఉన్నామని, మనకోసం ఏ రాజకీయ పార్టీ రాలేదని నాయకులు ఆక్రోషం వ్యక్తం చేశారు, పోలీస్ శాఖ చట్టపరంగా నడుచుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే చట్టాన్ని చేతిలోకి తీసుకుంటారని అందుకు పోలీస్ శాఖ నే బాధ్యత వహించాల్సి వస్తుందని నాయకులు తెలిపారు, ఐక్యవేదిక నాయకులందరూ 23-11-2025 ఆదివారం నాడు చలో ఎల్లంపల్లి కార్యక్రమానికి పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల రమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు కర్రోళ్ల సురేందర్, టిఎంఆర్పిఎస్ సింగపాల జంగయ్య, ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంట్లవెల్లి రాకేష్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు. రాజు, తెలంగాణ ప్రజాపంటు నాయకులు అర్జునప్ప, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు కందుకూరి జగన్,కె న పి స్ స్ నాయకులు మోహనకృష్ణ,కె వి వి స్ నాయకులు గూడెం చెన్నయ్య, గిరిజన సంఘం నాయకులు ఈశ్వర్ నాయక్, భారత నాస్తిక సంఘం ప్రతినిధి రాధాకృష్ణ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరక్ నగర్ అధ్యక్షులు దొడ్డి రవీందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధి బి.రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు వడ్ల శ్రీకాంత్, బిజెపి నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్, సిఐటియు నాయకులు బీస సాయి బాబా, మాల మహానాడు ప్రతినిధి మహేష్ మాల, టిఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ గారు, తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర కార్యదర్శి బాదిపల్లి సిద్ధార్థ , కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు కేకే కృష్ణ ,జాంగారి రవి, సింగపాగ అనిల్ కుమార్, నాగి సాయిలు, జాంగారి జంగయ్య, ఎర్రోళ్ల జగన్ , బొబ్బిలి శ్రీశైలం, బిజినేపల్లి పరంజ్యోతి, చిలకమర్రి యాదయ్య, కటికే పోగు పోగు శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ, ఎద్దు నర్సింగ్ ,కేశంపేట్ కాంగ్రెస్ నాయకులు గోపని భీమయ్య, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మంచాల బిక్షపతి, స్టాలిన్ రవీంద్ర, సిహెచ్ నరేష్ ,సింగపాగ శివకుమార్, మల్లేష్, శివకుమార్, చెన్నయ్య, చించేటి మల్లేష్ మహారాజ్, ఉదయ్ కృష్ణ, పెంటయ్య ఎస్. శ్రీశైలం ,చించేటి మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొబ్బిలి పాండు మాదిగ, నాయకులు కల్లేపల్లి బాలరాజ్ మాదిగ, బి ప్రకాష్ చిన్నగళ్ళ శ్రావణ్ మాదిగ, ,బీఎస్పీ నాయకులు షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ గుండేటి నర్సింలు, అసెంబ్లీ అధ్యక్షులు సొంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, అసెంబ్లీ కార్యదర్శి కొండేటి మహేందర్, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్నగర్ టౌన్ అధ్యక్షులు నేరటి రాజు, కొందుర్గు మండల అధ్యక్షులు తెలంగాణ రమేష్, కోస్కి రాజు, దొడ్డి యాదగిరి, నాయకులు బి చంద్రయ్య, పొట్ట నరసింహులు, చిలకమారి పరమేశ్వర్, షాద్నగర్ న్యాయవాదులు దానక్క సంగమేష్, చిర్ర మధుసూదన్, బొమ్మగల రమేష్, ఎం నరేంద్రనాథ్, లింగారం లక్ష్మయ్య, జర్నలిస్టు మిత్రులు మైలారం సుబ్రహ్మణ్యం, పి రవికుమార్, పెద్ది రవితేజ, గునుగుర్తి రాజశేఖర్, మల్లాపురం భాస్కర్, కే రవీందర్, న్యాయవాది నర్సింగారావు , డి కృష్ణ, కే సంపత్ కుమార్, ఆర్ సుందర్ శంకర్ వి డి ఏ మెంబర్, సిపిఎం పార్టీ నాయకులు శీను నాయక్, ఆర్ .సురేందర్, ఆర్ శివకుమార్, సుదర్శన్, గడ్డం జంగయ్య, మైలారం విశాల్, రంజిత్ కుమార్ కొత్తూరు, టి రమేష్ ఎంఆర్పిఎస్ కొత్తూర్, టి శివకుమార్ కళాకారుల సంఘం ప్రతినిధి, అనిల్ కుమార్ కొత్తూరు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల నిలిపివేత ఇలా... ట్రాఫిక్ ఇబ్బంది తప్పేది ఎలా...!



**అక్షర విజేత, నర్సాపూర్ ప్రతినిధి :** డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని మెయిన్ రోడ్డుపై వాహనాలు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. నర్సాపూర్ మండలంలోని పలు గ్రామాల నుండి గుమ్మడిదల, బొంతపల్లి వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల్లో ఉపాధి కోసం వెళ్లడానికి ద్విచక్ర వాహనాలపై వచ్చి ఇక్కడ పార్కింగ్ చేస్తుంటారు. దీంతో నర్సాపూర్ చౌరస్తా నుండి ఆర్డీవో ఆఫీస్ వెళ్లే రోడ్డు వరకు ఎక్కడ చూసినా ద్విచక్రవాహనాలుదర్శనమిస్తుంటాయి. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీగా ఉన్నప్పుడైతే ఇబ్బందులు మరింత వర్ణనాతీతంగా ఉంటాయి. ఒక వాహనం కదిలితే తప్ప మరో వాహనం కదలని పరిస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ ద్విచక్ర వాహనాల నిలిపివేత, ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి వాహనాల పార్కింగ్ కు వేరేచోట స్థలం చూపితే బాగుంటుందని పలువురు వాహనదారులు, పాదాచారులు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ ఉపారపు సత్యరాజ్



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ :** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ధనసరి అనసూయ (సీతక్క )రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు గురువారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు..ఈ సందర్భంగా%॰%ఆదిలాబాద్ జిల్లాలోని పంచాయతీ రాజ్ రోడ్లకు అదనపు నిధులు కేటాయించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో ఉద్యోగాలు త్వరగా భర్తీ చేయాలనీ అలాగే గుడిహత్నూర్ మండలం లోని లింగాపూర్ గ్రామానికి బిటి రోడ్డు మంజూరు అయినప్పటికి నిర్మాణ పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యంగా మహిళలు,లైంగిక దాడి బాధితులు, కుటుంబ కల హాలతో వేధింపులకు గురయ్యే బాధితులకు ఆశ్రయం కల్పించే స్వధార్ గృహ మంజూరు చేయాలనీ మంత్రి సీతక్క ను కోరారు.కాగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

# రేవల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

129 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు,6గురి విద్యార్థులకు దృష్టిలోపం



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి:** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య బృందం రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 129 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేయడం జరిగింది. ఇద్దరికీ విద్యార్థులకు మాత్రం బ్లడ్ తక్కువగా ఉందని మిగతా విద్యార్థులు నార్మల్గా ఉన్నారని ఆ ఇద్దరు విద్యార్థులకు కౌన్సి లింగ్ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా విద్యార్థుల అందరికీ ఐ చెకప్ చేయడం జరిగింది. అందులో 6 గురి విద్యార్థులకు దృష్టిలోపం ఉండడం జరిగింది. ఆ విద్యార్థులకు కంటి అద్దాలు తామే స్వయంగా వచ్చి విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందని ఆర్ బి ఎస్ కే టీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కంటి నిపుణులు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి







**అక్షర విజేత ఎర్రుపాలెం :** మండల కేంద్రమైన స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి గురువారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా కూరగాయలు తాజాగా ఉంటున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సరుకుల నాణ్యతలలో రాజీ పడకుండా ఉండాలని సరుకు బట్వాడా చేసే జానకి కృష్ణవేణికి సూచించారు. అనంతరం వంటగదిని,పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఓ సరివితకు తెలిపారు.సరుకు కొలతలను ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేసుకోవాలని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులను తో కలిసి సహబంతి భోజనం చేశారు. కేజీబీవిలో ఉన్న సమస్యలను జిల్లా కలెక్టర్కు దృష్టికి తీసుకెళ్తానని వాటినిపరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ యల్లేశ్వరరావు, సిబ్బంది, పాల్గొన్నారు

# పాఠశాలల వాహనాలను తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం.



**అక్షర విజేత ఖమ్మం :** స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే సహించేది లేదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గురువారం పాఠశాలల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లతో కిక్కిరిసిపోయి ప్రయాణిస్తున్నారని గుర్తించి జరిమానా విధించారు. ఇలా ప్రయాణాలు చేయటం సరైంది కాదని.. చిన్న పొరపాటు జరిగినా ఘోరం తప్పదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడ రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించటమే అని అన్నారు. ఈ రకమైన నిర్లక్ష్యపు రవాణా పద్ధతుల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు.


# అఖండ హరినామ సప్తహా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ గ్రామంలో అఖండ హరినామ సప్తహ ముగింపు కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథంతో భక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు భజన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే అందెశ్రీ సంస్మరణ సభ కు అందరూ ఆహ్వానితులే

అందెశ్రీ మిత్రులు ఖమ్మం




**అక్షర విజేత ఖమ్మం :** విశ్వకవి,రచయిత, తెలంగాణ గీతం గేయ రచయిత అందె శ్రీ సంస్మరణ సభను తేదీ 21న భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సాయంత్రం 5:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ సి.కాశీం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్, విమలక్క అరుణోదయ అధ్యక్షురాలు, జయరాజు ప్రజాకవి, ఏపూరి సోమన్న కవి గాయకులు, పరకాల నాగన్న అరుణోదయ, హాజరవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారులు,ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామి కవాదులు, కవులు, కళాకారులు, మహిళలు, విద్యార్థిసంఘాలు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు,డాక్టర్లు, లాయర్లు,ప్రజలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేసిన అందెశ్రీ మిత్రులు ఖమ్మం జిల్లా.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

తశీల్దార్ షాహిద్ బేగంకు వినతి పత్రం



**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజక వర్గం బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని 2020 సంవత్సరంలో గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేల్ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది అట్టి హామీలను అమలు చేయాలని బషీరాబాద్ మండల వీఆర్ఏల జేఏసీ కమిటీ తరఫునుంచి గురువారం బషీరాబాద్ తశీల్దార్ షాహిద్ బేగంకు ప్రభుత్వానికి మా సమస్యలు విన్నవించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రాజు, శామప్ప హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురైన మహిళ కూలీ

జిల్లా ఆసుపత్రికి తరలింపు, పరిస్థితి విషమం

మెరుగైన చికిత్స కోసం ప్రైవేటుకు తరలింపు



**అక్షర విజేత, తాండూరు :** వ్యవసాయ పొలం కు వెళ్లిన మహిళ పాముకాటుకు గురైన ఈ ఘటన పెద్దముల్ మండలం గా జిపూర్ గ్రామానికి చెందిన సకినా భేగం గురువారం గ్రామ సమీపంలోని చెర్ల నర్సింలుకు చెందిన పత్తి పొలంలో కూలీ పనికి వెళ్లింది. పని మద్యలో నీరు తాగేందుకు గట్టు వద్దకు వెళ్లింది. అక్కడే మాటు వేసిన పాము ఆమె నీరు తాగిన తరువాత చేతికి కాటు వేసింది. విషయం తోటి కూలీలకు తెలపడంతో వారుఆమెను చికిత్స నిమిత్తం 108లో తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మహిళను కాటు వేసింది నాగుపాముగా తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో పరిశీలించిన వైద్యులు సకినా భేగం పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ కు రిఫర్ చేశారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ లోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కార్తీక మాస చివరి అమావాస్య సందర్భంగా శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు!

వచ్చినభక్తులకు అన్నదానం నిర్వహించిన జిన్నారం శివకుమార్ గౌడ్ రమాదేవి పుణ్య దంపతులు!!





**అక్షర విజేత, శివంపేట :** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో శ్రీగురుపీఠంలో గురువారం కార్తిక అమావాస్య పురస్కరించుకొని గూడూరు శ్రీ గురు పీఠంలో సాయిబాబాకు షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగినది. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించడం జరిగినది. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించడం జరిగినది. ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు జిన్నారం పెద్ద గోని జి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకు ట్రస్ట్ తరుపున గూడూరు శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ పిన్నారం పెద్దగుని శివకుమార్ గౌడ్. రమాదేవి దంపతులు కడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది





వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

రసవత్తరంగా కొనసాగిన పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**అక్షర విజేత,వెంకటాపూర్ ( రామప్ప) :** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటం తో పాటు మనుషుల్లో స్నేహవాన్ని పెంపొందిస్తాయని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు అన్నారు. ములుగు ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపిఎస్ ఆదేశానుసారం గురువారం రోజున వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామ శివారులో గల క్రికెట్ గ్రౌండ్లో పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఎస్సై చల్ల రాజు నిర్వహించారు. జర్నలిస్టులను రెండు టీములుగా విభజించడంతోపాటును పోలీస్ టీమ్ ను సైతం ఏర్పాటుచేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను ఆడించారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ రసవత్తరంగా కొనసాగింది. ఏలాంటి ప్రాక్టీస్ లేకున్నప్పటికి జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో అద్భుత ప్రదర్శనను కనబరిచారు. నల్లగొండ శివారులో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని చుట్టుపక్క గ్రామాల ప్రజలు యువత అధిక సంఖ్యలో తరలివచ్చి ఆటను వీక్షించారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులను సెలెక్ట్ చేసి జిల్లాస్థాయికి ఎస్సై చల్ల రాజు ఎంపిక చేశారు. పోలీసు వర్సెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కు నల్లగుంట మరియు లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన యూత్ సభ్యులు తమ వంతు సహాయ సహకారాలను అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ చల్ల రాజు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నీ ఉద్దేశించి మాట్లాడారు.. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీస్ మరియు ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వెంకటాపూర్ మండల జర్నలిస్టులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని, ఈ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన జర్నలిస్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయిలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కి ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. ఎంపికైన జర్నలిస్టులను త్వరలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ కి పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో కనబరిచిన అద్భుత ప్రదర్శనను చూసి జిల్లా స్థాయిలో సైతం అద్భుత ప్రదర్శన కనబరచి మొదటి బహుమతి సాధించాలని ఆయన జర్నలిస్టులకు సూచించారు. ఈ క్రీడలకు సహకరించిన నల్లగొండ గ్రామస్తులతోపాటు యూత్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ చల్ల రాజు తో పాటు జర్నలిస్టులు రామిడు కృష్ణారెడ్డి, భేతి సతీష్ యాదవ్, రంగిశెట్టి రాజేందర్, ఒద్దుల మురళి, తీగల యుగంధర్, పిల్లలమర్రి శివ,కేతిరి బిక్షపతి, గోరంట్ల విజయ్, బానోత్ యోగి, మామిడిశెట్టి ధర్మ తేజ, దేశిని వినీల్, బీరెల్లి రవిరాజా, రామిడి కర్ణాకర్, బీమలాల్ నాయక్, మామిండ్ల సంపత్, తోపాటు యూత్ సభ్యులు రమేష్ నాయక్, సిద్దు, సురేష్, తిరుపతి, హరీష్, వినయ్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల కోసం మండుతున్న మహా ఉద్యమం - కల్వకుంట కవిత







రాష్ట్రం వినాలికేంద్రం స్పందించాలి

సమాజ మార్పు కోసం ఐక్యతే అతిపెద్ద శక్తి

బీసీ రిజర్వేషన్లపై రాజీ లేదు

బీసీ బిల్లే భవిష్యత్ మార్గం

న్యాయం సాధించే వరకు బీసీ వర్గాల పోరాటం

ఒక్క అడుగు కూడా వెనక్కి వెళ్లదన్న సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది

**అక్షర విజేత షాబాద్ :** బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఈ పోరాటం తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత నిర్ణయాత్మక దశ అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. షాబాద్ మండల కేంద్రంలో 40 రోజులుగా కొనసాగుతున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ దీక్షకు సంఘీభావంగా హాజరైన ఆమె, బీసీ వర్గాల హక్కుల కోసం ఇకపై సాధారణ నిరసనలు సరిపోవని, రాష్ట్రం మరియు కేంద్రం కలవరపడేంత భారీ ఉధృతితో పోరాటాలు జరగాల్సిన సమయం వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రజా శక్తిని దేశానికి చాటిచెప్పిందని, ఇప్పుడు బీసీ రిజర్వేషన్ ఉద్యమం బీసీ వర్గాల నిజమైన ఐక్యత, స్ఫూర్తి, దృఢసంకల్పాన్ని ప్రపంచానికి చూపించాల్సిన సమయమని ఆమె పేర్కొన్నారు. కవిత మరింత ఘాటుగా మాట్లాడుతూ, బీసీలు దశాబ్దాల పాటు ఎదురుచూస్తున్న రిజర్వేషన్లు ఏ పార్టీ ఇచ్చే కానుక కాదని, ఇది సామాజిక న్యాయం కోసం జరుగుతున్న సంఘర్షణ అని స్పష్టం చేశారు. "పార్టీలు నన్ను మార్చినా, పదవులు వెళ్లిపోయినా, నా పోరాటం మాత్రం ఎప్పటికీ ఆగదు. బీసీ బిల్లు ఆమోదం పొందే వరకు నా శ్వాస కూడా ఉద్యమమే" అంటూ గర్జించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను కేవలం మాటలతో మోసం చేస్తోందని చెప్పారు. పూలే విగ్రహం ఏర్పాటు వంటి ప్రతీకాత్మక కార్యక్రమాలతో కాదు, బీసీల జీవితం మార్చే న్యాయ నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ఆమె గుర్తుచేశారు. కేంద్రంపై మరింత ప్రహారాలు చేసిన కవిత, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. "ప్రధాని ఒక్క నిర్ణయాత్మక అడుగు కూడా వేయలేదు. బీసీల సమస్యలు ఆయనకు వినిపించకపోతే ఇది ఎవరి కోసం ఉన్న కేంద్ర ప్రభుత్వం?" అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి కూడా బీసీ బిల్లుపై ప్రధానిని ప్రశ్నించకపోవడం బీసీలకు చేసిన అతిపెద్ద అన్యాయం అని కవిత మండిపడ్డారు. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదింపజేయడమే ప్రధాన లక్ష్యంగా బీసీ ఉద్యమం ఇప్పుడు తెలంగాణను దాటి నేరుగా ఢిల్లీలో గర్జించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు దండు రాహుల్, మాజీ ఎంపీటీసీ జడల రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తమ్మాలి రవీందర్, సత్యనారాయణ, బీజేపీ నాయకుడు రాము, కుంమ్మరిగూడ మాజీ సర్పంచ్ పి. రమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఇబ్రాహీం, మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ జంగయ్య, రాపోలు నరసింహులు, కాంగ్రెస్ నాయకుడు గోవిరి శంకర్, కార్యకర్తలు, షాబాద్ ప్రాంత ప్రజలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు. బీసీ ఉద్యమాలను బలపరచడానికి జేఏసీలు, సంఘాలు, విద్యార్థి నాయకులు ఒకే వేదికపై నిలబడాలని ఆమె కోరారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ అవకాశాల్లో బీసీలకు సరైన వాటా లభించాలంటే రాష్ట్రవ్యాప్తంగా అలజడి సృష్టించే స్థాయిలో కదలిక అవసరమని కవిత అన్నారు. "బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ప్రతి రోజు యుద్ధమే, ప్రతి అడుగు ఉద్యమమే, ప్రతి స్వరం న్యాయమే!" అని ఆమె సంకల్ప గర్జన చేశారు.

# స్వంత నిధులతో బోర్‌పంపు ఏర్పాటు



తంగడపల్లిలో 1వవార్డులో సాటర్ 4వ వార్డు లో పామెన రాములు సొంత నిధులతో బోర్ పంపు ఏర్పాటు

**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామం 1వ వార్డులో సాటర్ , 4వ వార్డుల్లో నీటి సమస్యను అధిగమించేందుకు గ్రామస్థుడు పామెన రాములు స్వంత నిధులతో బోర్‌పంపు ఏర్పాటు చేశారు.గ్రామంలో సాగుతున్న నీటి కొరతను గమనించిన రాములు ముందడుగు వేయడంతో గ్రామ పెద్దల సమక్షంలో బోర్‌పంపు ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పామెన రాములు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తోడుగా నిలబడి,గ్రామాభివృద్ధికై నా వంతు సాయం ఎల్లప్పుడూ అందిస్తాను.అవసరమైన చోట సేవ చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను అని తెలిపారు.గ్రామస్థులు స్పందిస్తూ-మా వార్డుల్లో చాలా కాలంగా నీటి సమస్య కొనసాగుతోంది. ప్రభుత్వ పరిష్కారం ఆలస్యమవుతున్న వేళ పామెన రాములు స్వంత నిధులతో బోర్‌పంపు ఏర్పాటు చేయడం మాకు ఎంతో ఉపయుక్తంగా మారింది అని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాను అని ప్రజలకు చెప్పారు ఈ కార్యక్రమంలో పమేనా రాములు,హరికృష్ణ లాకెట్ రాజు , షాకీర్ లక్ష్మయ్య,రమేష్ బాలు జంగా శ్రీకాంత్ గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయి అని గ్రామస్తులు అభినందించారు

# అంతర్జాతీయ బాలలు హక్కుల దినోత్సవం

## ఉత్తమ పౌరులుగా ఎదగాలి





**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు చైతన్య అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ కడారి సుమన్, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ చంటి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనంద రావు మాట్లాడుతూ, బాలలు శారీరక ఎదుగుదలను అర్థం చేసుకొని, బావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలని, జీవితం లో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని, బాలలు తమ హక్కులకు భంగం వాటిల్లితే 1098 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. వివాహ వయసు రాకముందే బాల్య వివాహం చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాలల హక్కుల గురించి బాలలందరు తెలుసుకోవాలని,బాలల హక్కులు ముఖ్యంగా: 1.జీవించే హక్కు, 2.అభివృద్ధి చెందే హక్కు, 3. భాగ్య స్వామ్యం హక్కు, 4.రక్షణ పొందే హక్కులని తెలిపారు. అదేవిధంగా బాలల హక్కులపై ఉల్లంఘనను గుర్తించాలని, హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు బాలల రక్షణకై జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు 112 కు సమాచారం అందించి, సంస్థల సేవలను పొందాలని వివరించడం జరిగింది. అదే విధంగా బాలికలంతా తమ హక్కులపై అవగాహన కలిగి ఉండి పోటీతత్వంతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఎదగాలని అన్నారు. పిల్లలపై లైంగిక నేరాలు, బాల్య వివాహాలు వంటి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నేడు సమాజంలో బాల బాలికలపై లైంగిక దాడులు అధికమవడం చాలా బాధాకరమని, ఇలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, పిల్లలు ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్తగా వారిని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమను తాము కాపాడుకొనేలా మరియు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే చట్టపరమైన రక్షణ పొందేలా జిల్లాలోని బాలల బాలికలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య,తెల్లం రాజ్యలక్ష్మి,బొగ్గం కుమార్ బాబు, కోకిల శ్రీరంగం జర్పుల వస్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తల్లికి ప్రేమను చాటే అద్భుత బహుమతులు మదర్స్ డేకుబెస్ట్ గిఫ్ట్ ఐడియాలు ఇవే

ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు మించింది మనిషికి ఏదీ లేదు. ఏ తల్లి అయినా తన బిడ్డ భవిష్యత్ బాగా ఉండాలని కోరుకుంటుంది. ఈ నేపథ్యంలో మరో రెండు రోజుల్లో మదర్స్ డే జరగనుంది. ఈ మదర్స్ డే రోజున తమ తల్లులకు మరుపురాని బహుమతులు ఇవ్వాలని చాలా మంది అనుకుంటారు. ఈ నేపథ్యంలో మదర్స్ డే రోజు తల్లులకు గిఫ్ట్ ఇవ్వడానికి బెస్ట్ గిఫ్ట్ ఐడియాల గురించి ఓ సారి తెలుసుకుందాం. అమెరికా, భారతదేశం, కెనడా, యూరప్‌లోని ఎక్కువ భాగంతో సహా అనేక దేశాల్లో మే 11, 2025 ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మదర్స్ డే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈ రోజును పురస్కరించుకుని పిల్లలకు తమ తల్లులకు మంచి బహుమతులు ఇస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు బడ్జెట్ ఫ్రెండ్లీ బహుమతులతోనే అమ్మను సంతోష పెట్టే బహుమతుల కోసం ఎక్కువగా ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ది బెస్ట్ 5 గిఫ్ట్ ఐడియాలపై ఓ లుక్కేద్దాం.

**డిజిటల్ ఫోటో ఫ్రేమ్**

మనకు తల్లితో ఉన్న అనుబంధాన్ని ఇప్పటికే చాలా వరకు ఫొటోల్లో నిక్షిప్తం చేసుకుంటూ ఉంటాం. ఈ అన్ని ఫొటోలను కలిపి డిజిటల్ ఫ్రేమ్‌గా లేదా షేర్డ్ ఆన్‌లైన్ ఆల్బమ్‌గా తయారు చేయండి. భౌతిక ఫోటోల మాదిరిగా కాకుండా ఈ ఆన్‌లైన్ ఆల్బమ్ ఆమెతో గడిపిన సంతోష సమయాన్ని గుర్తు చేస్తూంటుంది.

**పూలుజి**

మీరు మీ తల్లికి దూరంగా ఉంటే ఆమె ఉండే ప్రాంతానికి సమీపంలోని పూల వ్యాపారులు లేదా ఆన్‌లైన్ సేవల ద్వారా అదే రోజు డెలివరీ అయ్యేలా ఆమెకు ఇష్టమైన పూలతో బొకే పంపితే సర్ప్రైజింగ్ గిఫ్ట్‌లా ఉంటుంది. ఇండోర్ ప్లాంట్ లేదా ఆమెకు ఇష్టమైన రంగు పూలను ఇవ్వడం ద్వారా సంతోషపెట్టవచ్చు.

**మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?**

**ఈ-కార్ట్ గిఫ్ట్**

ఆమెకు ఇష్టమైన వస్తువులను అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సైట్స్‌లో ఆర్డర్ చేసి వాటితో పాటు ఈ-గిఫ్ట్ కార్డుతో ఆమె శుభాకాంక్షలు తెలపవచ్చు. లేదా ఆమె ఇష్టమైన భోజన డెలివరీ లేదా దుస్తుల యాప్ కోసం వోచర్‌లను వెంటనే ఈ-మెయిల్ చేయడం ద్వారా ఆమెకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకునేలా చేయవచ్చు.

**వీడియో మెసేజ్**

మీ తల్లి మీకు ఎంత స్పెషల్? ఆవిడంటే మీకు ఎంత ఇష్టం అనే విషయాలను చెబుతూ ఓ లెటర్ రాసి ఆమెకు ఇవ్వడంతో పాటు వీడియో సందేశాన్ని ఆమెకు చూపండి. ఎందుకుంటే గిఫ్ట్ షాప్స్‌లో దొరికే లెటర్స్ కంటే స్వ దస్తూరితో రాసిన లెటర్‌ను ఆమెకు అపూరమైనదిగా ఉంటుంది.

**తల్లితో సమయం గడపడం**



మదర్స్ డే రోజు మొత్తం మీ సమయాన్ని మొత్తం ఆమెకే కేటాయించండి. అది ఆమెకు మరుపురాని బహుమతిగా ఉంటుంది. ఆమెతో కలిసి సినిమా చూడటం, వాకింగ్‌కు వెళ్లడం లేదా టీ లేదా కాఫీ తాగుతూ సమయం గడపాలి. ఆమెను పని చేయనివ్వకుండా ఆ రోజు పని మొత్తం మీరే చేయడానికి ప్రయత్నించడం ఉత్తమం

# పగలా రాత్రా ఏ టైంలో స్నానం చేస్తే ఆరోగ్యానికి మేల

మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాల్లో.. ప్రతి ఒక్కరికీ ప్రతిరోజూ స్నానం చేసే అలవాటు ఉంటుంది. మంచి ఆరోగ్యానికి స్నానం చాలా అవసరం. స్నానం శరీరాన్ని శుభ్రపరచడమే కాకుండా మనసును కూడా ప్రశాంతపరుస్తుంది. కానీ చాలా మంది ఉదయం స్నానం చేస్తారు. మరి కొంతమంది రాత్రిపూట స్నానం చేస్తారు. భారతీయులుగా మనం ఎక్కువగా ఉదయం స్నానం చేయడానికి ఇష్టపడతాం. కానీ చైనా, జపాన్, కొరియా వంటి దేశాల్లో రాత్రిపూట స్నానాలు చేసే అలవాటు ఉంది. కానీ ఈ రెండింటిలో ఏది మంచిదో మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

**రాత్రిపూట స్నానం చేయడం మంచిదా?**

సాధారణంగా చాలా మంది సాయంత్రం లేదా రాత్రి పూట స్నానం చేస్తారు. ఇలా చేయడం వల్ల రోజులో శరీరంపై పేరుకుపోయిన టాక్సిన్స్, మురికి పూర్తిగా తొలగిపోతాయి. అలాగే, వారికి రాత్రిపూట విశ్రాంతి అవసరం కాబట్టి, బాగా నిద్రపోవడానికి ఇలా చేస్తారు. దీనివల్ల ఒత్తిడి తగ్గుతుందని చాలా మంది నమ్ముతారు. ముఖ్యంగా చైనా వంటి దేశం.. తేమతో కూడిన, ఉష్ణమండల ప్రాంతం. కాబట్టి ఇక్కడి ప్రజలకు ఎక్కువగా చెమట పడుతుంది. అందుకే వారు రాత్రిపూట స్నానాలు

# ఆరోగ్యానికి అసలైన నియమాలు ఎప్పుడు ఎలా తింటే మంచిదో తెలుసా




పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే... ఆహారం, ఆరోగ్యం ఒకదానికొకటి ప్రత్యక్షంగా దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవడం మాత్రమే కాదు..ఆహారానికి సంబంధించిన కొన్ని నియమాలను పాటించడం కూడా తప్పనిసరి అంటున్నారు.. పతాంజలిని స్థాపించిన యోగా గురువు బాబా రామ్‌దేవ్ బాబా. ఆచార్య బాలకృష్ణ ఆరోగ్యకరమైన జీవితం కోసం ప్రజలకు అవసరమైన ఆయుర్వేద సమాచారాన్ని కూడా అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మీరు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి సహాయపడే ఆహారానికి సంబంధించిన కొన్ని ప్రత్యేకమైన విషయాలను వివరించారు. ఆయుర్వేదం ప్రకారం సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. ఆ వివరాల్లోకి వెళితే ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు. ఆయుర్వేదం ప్రకారం ఆహారం నాణ్యత సరిగ్గా ఉండటంతో పాటు, దాని పరిమాణం, మీరు తినే పరిస్థితులు కూడా మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్నారు పతంజలి వ్యవస్థాపకుడు రామ్‌దేవ్, బాల్కృష్ణ. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటం విషయానికి వస్తే, గుండె జబ్బులు, ఊబకాయం మొదలైన వాటికి భయపడి ప్రజలు నెయ్యి, నూనెతో చేసిన వాటిని తినడం మానేస్తారు. అయితే ఆయుర్వేదం మన ఆహారంలో తగినంత నెయ్యి, నూనె ఉండాలని చెబుతుంది. నూనె, నెయ్యి ఆహార రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని చెబుతున్నారు. మన శరీరం సరిగ్గా పని చేయాలంటే కొవ్వు కచ్చితంగా అవసరం అంటున్నారు. ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు ఏ,డీ,ఈ, కే లను శరీరం గ్రహించేలా చేస్తాయి. ఇవి హార్మోన్ల ఉత్పత్తికి చాలా అవసరం. ఇవన్నీ మన చర్మాన్ని, మెదడును ఆరోగ్యంగా ఉంచుతాయని చెబుతున్నారు. ఆచార్య బాలకృష్ణ చెప్పిన వివరాల ప్రకారం.. ఎప్పుడూ తాజాగా తయారుచేసిన, వేడి ఆహారాన్ని మాత్రమే తినాలని చెబుతున్నారు. ఇటువంటి ఆహారం రుచికరంగా ఉండటమే కాకుండా పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. అలాంటి ఆహారం సులభంగా జీర్ణం అవుతుందని అంటున్నారు. నిల్వ ఉంచిన ఆహారాన్ని వేడి చేసి అస్సలు తినకూడదని అంటున్నారు. ఆహారం రుచి మాత్రమే కాదు, దాని రంగు, వాసన, వడ్డించే విధానం కూడా జీర్ణ రసాలను ప్రేరేపిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. అలాగే, భోజనం చేసేప్పుడు మీ చుట్టూ ఉన్న పర్యావరణం కూడా అంలే అనుకూలంగా ఉండాలని చెబుతున్నారు. ఆహారాన్ని బాగా వడ్డించడం ఎంత ముఖ్యమో, మీరు కూర్చుని తినే వాతావరణం ఆహ్లాదకరంగా, ప్రశాంతంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. అంటున్నారు. ఇందులో పరిశుభ్రత అత్యంత ముఖ్యమైనది అంటున్నారు. ఇతరులతో కలిసి భోజనం చేయడానికి ప్రయత్నించాలని ఆయుర్వేదం చెబుతుంది. ఆహారాన్ని ఎల్లప్పుడూ ఏకాగ్రతతో తినాలి. భోజనం చేసేటప్పుడు వేరే దేనిపైనా దృష్టి పెట్టకండి. సింధూర్ నుండి బాలాకోట్ వరకు..భారత్ సత్తాను నిరూపించిన ఆపరేషన్స్ ఇకపోతే, ఆహారం తినే విధానానికి సంబంధించిన నియమాల గురించి మాట్లాడుకుంటే, ఆయుర్వేదం ప్రకారం, కాళ్లకు చెప్పులు, బూట్లు ధరించి ఎప్పుడూ తినకూడదు. ఆహారాన్ని గౌరవించడం మాత్రమే కాదు, పాదరక్షలు ధరించడం వల్ల పాదాల నుండి వేడి ఉత్పత్తి అవుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. కాబట్టి ఇది చాలా ముఖ్యం. చేతులు, కాళ్ళు కడుక్కుని, తుడుచుకున్న తర్వాతే ఆహారం తీసుకోవాలి. ముందుగా ప్రకృతికి ప్రార్థన చేసి కృతజ్ఞతలు తెలియజేయాలి. తినడానికి ముందు, 2-3 సిప్స్ నీరు త్రాగండి. ఇది గొంతు మార్గాన్ని క్లియర్ చేస్తుంది. మీరు ఆహారాన్ని మరింత సులభంగా తినగలుగుతారు. ఆహారాన్ని చేతులతో తినాలి. ఇది ఆహారం పట్ల ఆసక్తిని పెంచుతుంది. అప్పుడే మీరు వేడి, చలిని ఆస్వాదిస్తారు. నేలపై సౌకర్యవంతమైన స్థితిలో కూర్చుని మాత్రమే భోజనం చేయాలని చెబుతున్నారు. కానీ, నిలబడి, నడుస్తూ తినడం సరైనది కాదని అంటున్నారు. అలాగే, తినేటప్పుడు సంతోషంగా ఉండటం కూడా ముఖ్యం. ప్రతికూల భావోద్వేగాలు జీర్ణక్రియపై చెడు ప్రభావాన్ని చూపుతాయని అంటున్నారు.. ఇది జీర్ణ రసాల స్రావాన్ని అడ్డుకుంటుందని చెబుతున్నారు. దీంతో అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. అంతేకాదు.. మీరు ఎలాంటి వ్యాధులు లేని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనుకుంటే సమయానికి ఆహారం తీసుకోవడం ఉత్తమమని ఆయుర్వేదం చెబుతోంది. ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సరైన సమయంలో క్రమం తప్పకుండా తినండి. దీనితో పాటు, గుర్తుంచుకోవలసిన మరికొన్ని విషయాలు కూడా ఉన్నాయి. మొదటిసారి తిన్న ఆహారం పూర్తిగా జీర్ణమైనప్పుడు, అంటే మీకు సరిగ్గా ఆకలిగా అనిపించడం ప్రారంభించినప్పుడు, అప్పుడు మాత్రమే ఆహారం తినండి. లేకపోతే, కడుపులో ఇప్పటికే ఉన్న జీర్ణం కాని రసం తాజా ఆహారంతో కలిసిపోతుంది. ఇది శరీర దోషాలను మరింత దిగజార్చి, మీ శరీరాన్ని వ్యాధులకు గురి చేస్తుంది. అందుకే మధ్యాహ్న భోజనం 12 నుండి 2 గంటల మధ్య తీసుకోవాలి. ఇది శరీరానికి బలాన్ని ఇస్తుంది. ఆహారం కూడా సరిగ్గా జీర్ణమవుతుంది. దీని కారణంగా అన్ని పోషకాలు లభిస్తాయి. ఆహారం నుండి శరీరానికి సరైన పోషకాలు అందేలా చూసుకోవడానికి, మీరు సరైన పరిమాణంలో తినడం ముఖ్యం. దీని కోసం, తినేటప్పుడు మీ కడుపులో మూడింట ఒక వంతు లేదా నాలుగో వంతు ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. ఇది ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. వాత కదలికను కూడా నియంత్రిస్తుందని పతంజలి వ్యవస్థాపకుడు ఆచార్య బాలకృష్ణ అంటున్నారు. వీటిని మీ రోజువారీ జీవితంలో అలవాటు చేసుకుంటే మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చునని చెబుతున్నారు.

# సింధూరం స్వచ్ఛమైనదో నకిలీదో గుర్తించేదెలా అసలు ఎలా తయారు చేస్తారంటే








కాదేదీ కల్తీకి అనర్హం అన్న సామెతను సార్థకం చేస్తూ దేశంలో అనేక వస్తువులు, నిత్యవసర వస్తువులు, తినే ఆహారం అన్నింటిలోనూ కల్తీకి తెగబడుతున్నారు కొందరు కేటుగాళ్లు. పాలు, పెరుగు, జున్ను, పండ్లు, కూరగాయలు, ఉప్పు, పప్పు, వంటనూనెలు ఇలా ఒక్కటేమిటీ.. ఈ కలికాలంలో ప్రతిదీ కల్తీమయమే. అరటి, మామిడి, బొప్పాయి వంటి పండ్లు, తియ్యటి చక్కెరలో కెమికల్స్, బెల్లం రంగు, రుచి రావడం కోసం కూడా రసాయనాలు వాడుతున్నారు. చివరకు ఆడవాళ్లు నుదుటన ధరించే సింధూరంలోనూ కల్తీ ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మార్కెట్లో నకిలీ సిందూరం దొరుకుతుండటంతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. అసలు, నకిలీ సిందూరాలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి. హనుమంతుడి విగ్రహం ఎప్పుడు సింధూరముతో నిండి వుంటుంది. ముత్తాయిదువులు నుదిటన ధరించే సింధూరం ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఎందుకంటే సింధూరం ఒక చెట్టు కాయల నుంచి తయారు చేస్తారు. దీనిని లిపిస్టిక్ ట్రీ అని కూడా అంటారు. సింధూరం చెట్టు కాయలు స్ట్రాబెర్రీకి చాలా దగ్గరగా ఉంటాయి.

**1 / 5**

ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే. ఆయా ప్రాంతాలని బట్టి ఎరుపు, మెరూన్ రంగుల్లో ఈ కాయలు ఉంటాయి. కాయని వలిచి అందులో ఉండే పిక్కల నుండి సింధురాన్ని తీస్తారు. ఆ పిక్కలని ఎండబెట్టి పొడి చేస్తే సింధూరం పొడి తయారవుతుంది. పచ్చి పిక్కలని నలిపితే కూడా చేతికి సింధూరం రంగు అంటుకుంటుందని చెబుతున్నారు. ఇదీ అసలైన సిందూరం. సింధూరం కాయలోని గింజలన్నీ ఒక పాత్రలో చేర్చి కాస్త నీళ్ళు చిలకరించి కలిపితే సింధూరం తయారైనట్టే.



**2 / 5**

ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు. ఇకపోతే, ఈ సింధూరం చెట్టు ఆకులు తమలపాకు కి దగ్గరగా ఉంటాయట. తెల్లటి పూలు పూస్తాయి. గుత్తులు గుత్తులగా కాయలు కాస్తాయి. కాయలు విచ్చుకుంటాయి. ఎంత జాగ్రత్తగా విచ్చుకుంటుందంటే.. కాయలోని సగం డిప్ప మూత తెరిచినట్టుగా పైకి లేస్తుంది. కానీ, ఒక్క గింజ కూడా కిందపడదు.

**3 / 5**


అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది. అసలు సిందూరం చెట్టు నుండి తయారవుతుంది. నకిలీ సిందూరం లెడ్, సింథటిక్ రంగులతో తయారవుతుంది. గుర్తించడానికి కాస్త సిందూరాన్ని తీసుకుని చేతిపై వేసుకుని బాగా రుద్ది ఊదండి.. అప్పుడు అది ఎగిరిపోతే అసలు, చేతికి అంటుకుంటే నకిలీ అని గుర్తుపెట్టుకోండి. సింథటిక్ రంగుల వల్ల నకిలీ సిందూరం చేతికి అంటుకుంటుంది.



**4 / 5**

సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం కావచ్చు. సున్నం, సింథటిక్ రంగులు, గాజు ముక్కలతో నకిలీ సిందూరం తయారవుతుంది. అసలు సిందూరం మొక్కల నుండి సేకరించిన విత్తనాలతో తయారవుతుంది. నెత్తిన చిటికెడు సిందూరం కూడా అనారోగ్యాలకు దారితీయవచ్చు. సిందూర తయారీలో వాడే కెమికల్స్ జుట్టు రాలడానికి కారణం

# ఉదయం నిద్రలేవగానే గ్లాసుడు గోరువెచ్చని నీళ్లు తాగితే మీ లైఫ్‌లో సరికొత్త చాప్టర్ మొదలైనట్లే



చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగాలని పదేపదే చెబుతుంటారు. నిజంగా.. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? ఉదయం నిద్ర లేవగానే గోరువెచ్చని నీరు తాగడం ఓ మంచి అలవాటు. అందుకే చిన్నతనం నుంచి తల్లిదండ్రులు, ఆరోగ్య నిపుణులు ఈ విషయాన్ని పదేపదే చెబుతుంటారు. దీన్ని సీరియస్‌గా తీసుకునే వారు ప్రతి రోజూ ఈ అలవాటును అనుసరిస్తుంటారు. కానీ చేయలేని వారు అంతే స్థాయిలో నష్టపోతారు కూడా. అయితే ఈ అలవాటు మన ఆరోగ్యానికి ఎంత మంచిదో మీకు తెలుసా..? అవును. ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల మన ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తాయట. ఆయుర్వేదం నుంచి సైన్స్ వరకు ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు త్రాగడం ప్రయోజనకరమని చెబుతుంది. కాబట్టి ఉదయం నిద్రలేచిన తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..

**ఉదయం గోరువెచ్చని నీరు త్రాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

**జీర్ణవ్యవస్థ బాగుంటుంది**

ఉదయం పూట నిద్ర లేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు చాలా మేలు జరుగుతుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించి కడుపు తేలికగా అనిపించేలా చేస్తుంది. ఇది పేగు కండరాలను కూడా సడలిస్తుంది.

**విషాన్ని తొలగిస్తుంది**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరం పూర్తిగా నిర్విషీకరణ చెందుతుంది. ఈ నీరు శరీరం నుంచి విషాన్ని బయటకు పంపి, శరీరాన్ని లోపలి నుంచి శుద్ధి చేసి, చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. కొంతమంది నిమ్మకాయ, తేనె కలిపి తాగుతారు. ఇది నిర్విషీకరణ ప్రక్రియకు మరింత సహాయపడుతుంది.

**ఏపీ పీజీసెట్ 2025 దరఖాస్తు గడువు పెరిగిందోచ్.. ఎప్పటి వరకంటే?**

**జీవక్రియను పెంచుతుంది**

మీరు బరువు తగ్గాలనుకుంటే ఉదయం గోరువెచ్చని నీరు తాగడం మంచిది. ఇది శరీర జీవక్రియను పెంచుతుంది. కాబట్టి, కేలరీలు వేగంగా కరుగుతాయి. ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా శక్తి లభిస్తుందని వైద్యులు అంటున్నారు. శరీరం చురుగ్గా ఉంటుంది కూడా.

**రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల రక్త ప్రసరణ కూడా మెరుగుపడుతుంది. అదనంగా ఇది గుండె ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది కండరాలపై ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**చర్మ కాంతి పెరుగుతుంది**

ఉదయం గోరువెచ్చని నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరిచి మేలు చేస్తుంది. దాని ప్రభావాలు చర్మంపై కూడా కనిపిస్తాయి. అంతేకాకుండా గోరువెచ్చని నీరు చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. మొటిమలు, ముడతలను తగ్గించి చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. చర్మ సంబంధిత సమస్యలతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

**గమనిక:**

ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

విజేత



## భారత వాయుసేన దాడులు పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్



భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి.. భారత వైమానిక దాడులతో ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు మరో సంక్షోభం వచ్చిపడింది. భారత్ దాడితో కుదేలవుతున్న పాక్‌ను ఇప్పుడు చమురు కొరత వేధిస్తోంది. ఇస్లామాబాద్ రాజధాని టెరిటరీ అడ్మినిస్ట్రేషన్ రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వు జారీ చేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 48 గంటల పాటు ఇస్లామాబాద్‌లోని అన్ని పెట్రోల్ బంకులను మూసివేస్తున్నట్టుగా అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. అయితే, పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు మాత్రం తెలిసి రాలేదు. కాగా, పాక్‌లోని 4 ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసింది. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమయ్యాయి.భారత వాయుసేన దాడులు.. పాకిస్థాన్‌లో చమురు సంక్షోభం.. రాజధానిలో పెట్రోల్ బంకులు క్లోజ్..

## భారత్-పాక్ యుద్ధం కారణంగా మూడు రోజులు ఏటీఎంలు మూసి ఉంటాయా



భారత్- పాకిస్తాన్ యుద్ధం కొనసాగుతోంది. పాక్ కవ్వింపు చర్యలను భారత ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతోంది. అయితే ఈ వార్ నేపథ్యంలో సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా మూడు రోజుల పాటు ఏటీఎంలు బంద్ ఉండనున్నాయని.. పొరుగు దేశాలైన భారతదేశం -పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ఇంటర్నెట్‌లో తప్పుడు సమాచారం వ్యాపిస్తోంది. దేశంలో %ూవీ%లు 2-3 రోజులు మూసివేయబడతాయని వాట్సాప్‌లో ఒక సందేశం విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. పాకిస్తాన్‌లో జరుగుతున్న వార్ కారణంగా రాబోయే రెండు, మూడు రోజుల్లో ఏటీఎంలు మూసి ఉండనున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈరోజు ఎలాంటి ఆన్‌లైన్ లావాదేవీలు చేయవద్దు. మీ జాబితాలోని అన్ని కాంటాక్ట్‌లకు 'డాన్స్ ఆఫ్ ది హిల్లరీ' అనే వీడియోను ఓపెన్ చేయవద్దు అనే సందేహం వైరల్ అవుతోంది.

## ఆ ఎఫ్‌డీ స్కీమ్‌లో పెట్టుబడితో నమ్మలేని రాబడి.. ఇక పెట్టుబడిదారులకు పండగే



భారతదేశంలో బ్యాంకింగ్ రంగంలో ఉన్న నమ్మకంతో చాలా మంది ప్రజలు తమ సొమ్మును బ్యాంకు ఖాతాల్లోనే ఉంచుకుంటున్నారు. అయితే ఇటీవల కాలంలో బ్యాంకులు పొదుపు ఖాతాలపై వడ్డీ రేట్లు తగ్గిస్తున్నాయి. పోనీ ఆ సొమ్మును పూర్తి స్థాయి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేద్దామనుకుంటే లిక్విడిటీ సమస్య వస్తుంది. ఇలా ఆలోచించే వారికి స్వీప్ ఇన్ ఎఫ్‌డీలు మంచి ఎంపికగా మారాయి. ఈ నేపథ్యంలో స్వీప్ ఇన్ ఎఫ్‌డీల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పొదుపు ఖాతాలు ఉన్న వినియోగదారులకు అధిక వడ్డీ కావాలని అనుకునేవారికి స్వీప్-ఇన్ ఎఫ్‌డీ మంచి ఎంపికగా ఉంటాయి. సాధారణ పొదుపు ఖాతా కంటే సాపేక్షంగా అధిక వడ్డీ రేటును పొందడానికి ఖాతాలో నిర్ణీత సొమ్ము ఉంటే ఆటోమెటిక్‌గా ఎఫ్‌డీ ఖాతాకు బదిలీ అవుతుంది. మీ పొదుపు ఖాతాను స్థిర డిపాజిట్ సౌకర్యంతో అనుసంధానించడం ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. అలాగే మీ ఖాతాలో నిర్ణీత సొమ్ము కంటే తక్కువ సొమ్ము ఉంటే మీ ఎఫ్‌డీ ఖాతా నుంచి స్వీప్-ఇన్ సౌకర్యం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ నుంచి స్వయంచాలకంగా పొదుపు ఖాతాకు జమ అవుతాయి. ఈ సమయంలో మిగిలిన డిపాజిట్‌పై అధిక వడ్డీ రేట్లను పొందవచ్చు.

**స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను ఎలా తెరవాలి?**

ఒక వ్యక్తి కొత్త పొదుపు ఖాతాను తెరిచే సమయంలో లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్, కస్టమర్ కేర్ లేదా బ్యాంక్ బ్రాంచ్ ద్వారా అభ్యర్థించడం ద్వారా స్వీప్-ఇన్ డిపాజిట్ ఖాతాను ఎంచుకోవచ్చు. స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఎంచుకునే ముందు తరచుగా జరిగే లావాదేవీలు లేదా ఉపయోగించని నిధులను నివారించడానికి నిధులను స్థిర డిపాజిట్లలోకి పంపే థ్రెషోల్డ్ పరిమితిని జాగ్రత్తగా నిర్ణయించాలి. అయితే స్వీప్ ఇన్ ఎఫ్‌డీల విషయంలో ముందస్తు ఉపసంహరణ నియమాలు తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అలాగే లింక్డ్ డిపాజిట్ల కాలపరిమితిని అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. అలాగే స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నందుకు కొన్ని బ్యాంకులు ఛార్జీలు విధించవచ్చు. అలాగే కనీస బ్యాలెన్స్ అవసరాలను కలిగి ఉండవచ్చని డిపాజిటర్లు గమనించాలని నిపుణులు చెబుతున్నారు.

**ఖాతాదారుడికి లాభం ఇలా**

ఒక ఖాతాదారుడు తన పొదుపు ఖాతాలో రూ. 5 లక్షలు జమ చేస్తే కనీస సగటు బ్యాలెన్స్ రూ. 25,000 ఉందని అనుకుందాం. అతను తన పొదుపు ఖాతాపై సంవత్సరానికి 2.75% వడ్డీని పొందుతాడు. ఆటో-స్వీప్ ఫిక్స్‌డ్ డిపాజిట్ సౌకర్యం కోసం అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ రేటు 5.5 శాతంగా ఉంటుంది. ఆటో స్వీప్-ఇన్ సౌకర్యం లేకుండా సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీని మనం లెక్కిస్తే వచ్చే వడ్డీ రూ. 13,750 అవుతుంది. అయితే ఖాతాదారుడు ఆటో స్వీప్-ఇన్ సౌకర్యాన్ని ఎంచుకున్నప్పుడు అతని పొదుపు ఖాతాలో రూ. 25,000 ఉంటుంది. అలాగే రూ. 4.75 లక్షలు స్వీప్-ఇన్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు బదిలీ అవుతాయి. అప్పుడు ఖాతాదారుడికి పొదుపు ఖాతా ద్వారా రూ.687.50 వడ్డీ, అలాగే ఆటో స్వీప్-ఇన్ సౌకర్యంతో వచ్చిన మొత్తం ద్వారా వడ్డీ రూ. 26,812.50 వడ్డీ పొందవచ్చు.

## ఆ పథకంలో పెట్టుబడిని ముందుగానే ఉపసంహరిస్తున్నారా జరిమానా బాదుడు తప్పదంతే



భారతదేశంలోని పెట్టుబడిదారులు నమ్మకమైన రాబడి కోసం చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడిని ఇష్టపడుతూ ఉంటారు. అయితే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లు తగ్గుతున్న సమయంలో ప్రభుత్వ మద్దతుతో కూడిన చిన్న పొదుపు పథకం అయిన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్)లో పెట్టుబడి పదవీ విరమణ పొదుపులు చేసే వారికి అనువుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ పథకంలో మన పెట్టుబడికి ముందస్తుగా ఉపసంహరిస్తే జరిమానా బాదుడు తప్పదని నిపుణులు చెబుతున్నారు. ఆ పథకంలో పెట్టుబడిని ముందుగానే ఉపసంహరిస్తున్నారా? జరిమానా బాదుడు తప్పదంతే..! దేశంలో చాలా మంది పదవీ విరమణ తర్వాత సౌకర్యంగా జీవించడానికి ముందు నుంచే పెట్టుబడి పథకాల్లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. వ్యక్తులు తక్కువ రిస్క్ ఉన్న పథకాల్లో పెట్టుబడి పెట్టి వారి పదవీ విరమణ అవసరాలను తీర్చడానికి స్థిర వడ్డీ ఆదాయంపై ఆధారపడతారు. ప్రస్తుతం అన్ని చిన్న పొదుపు పథకాలో ఎస్‌సీఎస్ఎస్ సంవత్సరానికి అత్యధిక వడ్డీ రేటు 8.20% అందిస్తోంది. ఈ వడ్డీని త్రైమాసికానికి ఒకసారి ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పని దినాన నేరుగా పొదుపు ఖాతాలో జమ చేస్తారు. దీని వల్ల సీనియర్ సిటిజన్లు సౌకర్యంగా జీవించవచ్చు. అలాగే సీనియర్ సిటిజన్లకు ఎస్‌సీఎస్ఎస్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ మొత్తం ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 50,000 కంటే ఎక్కువగా ఉంటే ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 194ఏప్రకారం మూలం వద్ద పన్ను మినహాయింపు (టీడీఎస్) చేస్తారు. రూ.50,000 కంటే తక్కువ వడ్డీ సంపాదించే డిపాజిటర్లు/ఖాతాదారులు (సీనియర్ సిటిజన్లు) పైన పేర్కొన్న పరిమితి కంటే తక్కువ వడ్డీ పొందితే నివారించడానికి ఫారమ్ 15 జీ లేదా 15హెచ్ (సందర్భాన్ని బట్టి) బ్యాంకు/పోస్ట్ ఆఫీస్‌కు సమర్పించవచ్చు. ఆకర్షణీయమైన వడ్డీ రేటుతో పాటు పన్ను ప్రయోజనం కాకుండా ఎస్‌సీఎస్ఎస్ ఖాతాదారులకు ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ కాలానికి ముందు ఎప్పుడైనా ముందస్తుగా మూసివేసి ఉపసంహరించుకునే అవకాశాన్ని అందిస్తుంది. అయితే ఎస్‌సీఎస్ఎస్ ఖాతా నుంచి బహుళ ఉపసంహరణలు అనుమతించరు. ముందస్తుగా మూసివేయడానికి, ఉపసంహరించుకోవడానికి ఫారం-2ను పూరించి ఆధార్, పాన్, ఎస్‌సీఎస్ఎస్ పాస్‌బుక్ మొదలైన వాటితో మీరు ఖాతాను కలిగి ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు సమర్పించవచ్చు. అయితే ఎస్‌సీఎస్ఎస్ ఖాతాను ముందస్తుగా మూసివేసి, ఉపసంహరించుకునేటప్పుడు, జరిమానాకు సంబంధించిన షరతులను మీరు గుర్తుంచుకోవాలి.

## పాకిస్తాన్‌కు అంతర్జాతీయ రుణ సంస్థల నుంచి భారీగా అప్పు 100 కోట్ల డాలర్ల విడుదలకు




గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది. 1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకించడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్.

## పసిడి ప్రియులకు ఊరట భారీగా దిగొచ్చిన బంగారం ధరలు ఇవాళ్టి ధరలు ఇవే



సామాన్యులకు శుభవార్త..! గత కొన్ని రోజులుగా సామాన్యులకి చుక్కలు చూపిస్తున్న పసిడి పరుగులకు కాస్త కళ్లెం పడినట్లుగా ఉంది.. బంగారం ధరలు నేడు భారీగా తగ్గాయి. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో బంగారం ధరలు తగ్గాయి. యుద్ధ ప్రభావాలు కాకుండా ప్రపంచ మార్కెట్ సహజ ప్రవర్తన ధరల తగ్గుదలకు కారణం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. బంగారం కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తున్న వారికి ఇది గొప్ప గుడ్ న్యూస్ అంటున్నారు నిపుణులు.. ఎందుకంటే నేడు బంగారం ధర భారీగా తగ్గింది. ఈ రోజు తాజా బంగారం ధరలు ఎలా ఉన్నాయి? దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా ఉన్నాయో పూర్తి సమాచారం ఇక్కడ తెలుసుకుందాం.... దేశంలో ఈ రోజు (శనివారం మే10న) 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,834లుగా ఉంది. అది 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,014లుగా ఉంది. అటు18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.7,375లుగా పలుకుతోంది. ఇకపోతే, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

**దేశంలోని ప్రధాన నగరాల్లో ఇవాళ్టి బంగారం ధరలు ఇలా ఉన్నాయి**

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,290, 24 క్యారెట్ల ధర రూ.98,490 గా ఉంది.

మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు..బొద్దు చుట్టూ

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,140, 24 క్యారెట్ల రేటు రూ.98,340 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది.

విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,140, 24 క్యారెట్ల ధర రూ.98,340 గా ఉంది.

**వెండి ధరలు..**

ఇక ఇవాళ్టి వెండి ధరల విషయానికి వస్తే.. పసిడితో పాటే వెండి ధర కూడా దిగొచ్చింది. గ్రాము 110.90లు ఉండా, కిలో వెండి ధర రూ.1,10,900లుగా పలుకుతోంది.

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,10,900

విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,100

ఢిల్లీలో వెండి కిలో ధర రూ.98,900

ముంబైలో రూ.98,900

బెంగళూరులో రూ.98,900

చెన్నైలో రూ.1,10,900 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

## మే 15 వరకు పౌర విమానాల రాకపోకలపై ఆంక్షలు 32 విమానాశ్రయాలు మూసివేత



ఆపరేషన్ సిందూర్ కింద పాకిస్తాన్‌పై కొనసాగుతున్న చర్యల మధ్య భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది . దేశవ్యాప్తంగా 32 విమానాశ్రయాలను గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తాన్ చేస్తున్న క్షిపణి, డ్రోన్ దాడులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, దేశవ్యాప్తంగా 24 విమానాశ్రయాలలో విమాన కార్యకలాపాలు శనివారం (మే 10) వరకు మూసివేస్తున్నట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం (మే 8) ప్రకటించింది. కానీ పాకిస్తాన్ నుండి నిరంతర దాడులు జరిగిన తరువాత, కేంద్ర ప్రభుత్వం తేదీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. మే 15 వరకు కేంద్ర ప్రభుత్వం మూసివేయాలని నిర్ణయించిన 24 విమానాశ్రయాలలో చండీగఢ్, శ్రీనగర్, అమృత్సర్, లూథియానా, భుంటార్, కిషన్‌గఢ్, పాటియాలా, సిమ్లా, జైసల్మేర్, పఠాన్‌కోట్, జమ్మూ, బికనీర్, లేహ్, పోర్‌బందర్ సహా అనేక ఇతర విమానాశ్రయాలు ఉన్నాయి. ఈ విమానాశ్రయాలన్నీ భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న నగరాల్లో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిలో, భద్రత దృష్ట్యా ఇవన్నీ మూసివేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకులకు ప్రయాణ సలహాను జారీ చేశాయి. విమానాశ్రయ మూసివేతలు, పెరిగిన భద్రతా ప్రోటోకాల్‌ల గురించి ప్రయాణీకులు తమను తాము అప్‌డేట్ చేసుకోవాలని కోరుతూ కంపెనీలు సలహాలు జారీ చేశాయి. ఎయిర్ ఇండియా శుక్రవారం (మే 9) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. "విమానయాన అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాల మూసివేత ప్రస్తుతానికి కొనసాగుతుంది. ఇంతలో, జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, చండీగఢ్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే అన్ని విమానాలు గురువారం (మే 15) ఉదయం 5:29 గంటల వరకు రద్దు చేయబడ్డాయి" అని ఎయిర్‌లైన్ కంపెనీ పోస్ట్‌లో రాసింది. "ప్రస్తుత సమయంలో, ప్రయాణానికి చెల్లుబాటు అయ్యే టిక్కెట్లను కలిగి ఉన్న వినియోగదారులందరికీ ప్రయాణ మార్పు లేదా టికెట్ రద్దుపై పూర్తి వాపసు విషయంలో ధరపై ఒకేసారి తగ్గింపు ఇవ్వడం జరుగుతుంది" అని కంపెనీ పేర్కొంది. అదే సమయంలో, మే 15 వరకు 24 నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయంతో విమానాల రద్దుకు సంబంధించి విమానయాన సంస్థ ఇండిగో కూడా ఒక పోస్ట్‌ను షేర్ చేసింది.

## వ్యాపారంలో విజయానికి పంచతంత్రం వారెన్ బఫెట్ చెప్పిన ఐదు సూత్రాలు



ప్రతి ఒక్కరూ తాము ఉన్నత స్థాయికి ఎదగాలని, డబ్బులు బాగా సంపాదించాలని, వ్యాపారంలో ప్రగతి సాధించాలని కోరుకుంటారు. ఆ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి రేయింబవళ్లు కష్టపడతారు. వారిలో కొందరు విజయతీరాలకు చేరుకుంటారు. మరికొందరు మధ్యలోనే ఆగిపోతారు. ఏదైనా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణ, ఓర్పు, సహనం, ముందు చూపు అవసరం. మన కళ్ల ముందే విజయాలు సాధించిన వ్యక్తులు మనకు ఆదర్శంగా నిలుస్తారు. వారిలో అమెరికాకు చెందిన వ్యాపారవేత్త వారెన్ బఫెట్ ఒకరు. ఆయన పెట్టుబడి దారుడు, పరోపకారి, బెర్క్ షైర్ హాత్ వే కంపెనీ చైర్మన్. ప్రపంచంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరు. మంచి పెట్టుబడులు పెట్టాలంటే తెలుసుకోవాల్సిన ఐదు విషయాలను ఆయన వెల్లడించారు. ఆ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**డబ్బును పోగొట్టుకోకూడదు**

మూలధనాన్ని రక్షించుకోవడం పెట్టుబడిదారుల ప్రధాన బాధ్యతని బఫెట్ తెలిపారు. డబ్బును పోగొట్టుకుంటే మీరు రేసులో వెనుకబడిపోతారు. దాని నుంచి కోలుకోవడం కష్టంగా మారుతుంది. ఒక స్టాక్ లో 50 శాతం నష్టపోతే, మరో దానిలో లాభాలు సంపాదించాలి. ముఖ్యంగా పెట్టుబడిలో నష్టాలను నివారించడానికి కష్టబడి పనిచేయడమే సరైన మార్గమని ఆయన నమ్మకం.

**కంపెనీల కొనుగోలు**

ఎక్కువ డబ్బులు పెట్టి ఒక మంచి కంపెనీని కొనడం కంటే, తక్కువ డబ్బులతో మధ్యస్త కంపెనీ కొనడం ఉత్తమమని బఫెట్ చెబుతారు. దీని వల్ల తక్కువ ధరకు నాణ్యత కలిగిన కంపెనీలో పెట్టుబడి పెట్టే అవకాశం కలుగుతుంది. ఇది వ్యాపార రంగంలో పెద్ద మార్పును తీసుకువస్తుంది. దీర్ఘకాలంలో లాభాల బాటలో పయనించే అవకాశం కలుగుతుంది.

ఎక్కువ క్రెడిట్ కార్డులు ఉంటే సిబిల్ స్కోర్ పెరుగుతుందా?

**భావోద్వేగాలుజి**

భావోద్వేగాలను దూరంగా ఉండడం పెట్టుబడి దారుడి ప్రధాన లక్షణం. దీనినే బఫెట్ వ్యతిరేక పెట్టుబడి కళగా అభివర్ణించారు. మార్కెట్ బాగున్నప్పుడు ధరలు పెరుగుతాయి. దీని వల్ల నష్టాలు కలుగుతాయి. అయితే భయాందోళనలు తలెత్తినప్పుడు స్టాక్ ల ధరల తగ్గే అవకాశం ఉంది. ఆ సమయంలో మంచి డీల్ లను అందుకోవచ్చు.

**ఓర్పు**

పెట్టుబడిదారుడికి ఓర్పు అనేది చ్లాలా అవసరం. పెట్టుబడి పెట్టిన వెంటనే లాభాల కోసం ఆలోచించడం సరి కాదు. మంచి కంపెనీలో ఏళ్ల తరబడి డబ్బులను నిల్వ ఉంచాలి. అసహనంగా ఉండే వారు తరచూ అధిక ధరలకు స్టాక్ లను కొనుగోలు చేసి, మార్కెట్లు పెరిగినప్పుడు తక్కువ ధరకు అమ్మేస్తారు. తద్వారా ఓపికతో వేచి ఉండే ఇన్వెస్టర్లు లాభాలు పొందుతారు.

**కొత్త మార్గాలు**

డబ్బులను సంపాదించడానికి నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఒక రకంగా చెప్పాలంటే నిద్ర పోతున్నప్పుడు కూడా డబ్బు సంపాదించడానికి మార్గం ఆలోచించాలి. లేకపోతే మీరు చనిపోయే వరకూ పని చేస్తూనే ఉంటారని వారెన్ బఫెట్ చెప్పారు. అంటే స్టాక్ లు, డివిడెంట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో డబ్బులను ఇన్వెస్ట్ చేయాలి. మీరు నిద్రపోతున్నప్పుడు కూడా అవి పెరుగుతూనే ఉంటాయి. కొత్త మార్గాలను అన్వేషించడం పెట్టుబడి దారుడికి చాలా అవసరం

## కీరదోస ఎలా తినాలి తొక్క తీశా తీయకుండానా



సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది.. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.

**1 / 5**

సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**2 / 5**

కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు.

**3 / 5**

అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది. అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది.

**4 / 5**

దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి. దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి.

## బండి మీద బజ్జీలు, పునుగులు మీ ఫేవరెట్టా ఈ 3 వ్యాధులు రావడం గ్యారెంటీ



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు.. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము.

### పరిశుభ్రత లేకపోవడం వల్ల సమస్యలు

రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ %ూ%, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు.

### నూనె నాణ్యత వల్ల ఆరోగ్య సమస్యలు

బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి.

### అధిక కేలరీలు, ఊబకాయం

బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి.

### జీర్ణ సమస్యలు

ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి.

### అలర్జీలు, ఆహార సున్నితత్వం

రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు, శ్వాస సమస్యలు లేదా ఆహార సున్నితత్వ లక్షణాలను కలిగించవచ్చు.

## మర్చిపోకుండా ఉండేందుకు జపనీస్ వాడే మైండ్ ట్రిక్స్ తెలిస్తే షాకవ్వాల్సిందే



తెలివితేటలు, క్రమశిక్షణ వంటి పదాలు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జపాన్ దేశమే. వీరి ఇంటిలిజెన్స్ ను ఉపయోగించి చేసే తయారు చేసే టెక్నాలజీకి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అయితే, వీరు ఏ విషయాన్నైనా మర్చిపోకుండా ఎలా గుర్తుపెట్టుకుంటారు అనేది అంతుచిక్కని విషయం. అందుకోసం వీరు కొన్ని టెక్నిక్స్ ను ఉపయోగిస్తారట. వీటివల్లే వారు అంత తెలివిగా ఉంటారంటారు. అవేంటో చూద్దాం. మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచేందుకు షిచిడా పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో సమాచారాన్ని రంగుల బొమ్మలు లేదా కథల రూపంలో ఊహించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక జాబితాను గుర్తుంచుకోవాలంటే, దానిని ఒక సజీవ కథగా మార్చి, మెదడు సృజనాత్మక భాగాన్ని ఉత్తేజపరచడం ద్వారా గుర్తుంపు సులభమవుతుంది. ఈ పద్ధతి జపాన్ విద్యా విధానాల్లో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.ఎన్-బ్యాక్ టెక్నిక్‌ట ఎన్-బ్యాక్ టెక్నిక్ మెదడు గుర్తుంచుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను పెంచే మానసిక వ్యాయామం. ఈ పద్ధతిలో ఒక వరుసలోని అంశాలను కొన్ని దశల ముందు నుంచి గుర్తుచేసుకోవాలి. ఉదాహరణకు, రెండు లేదా మూడు అంశాల ముందు ఉన్న వాటిని గుర్తుంచుకోవడం. ఈ విధానం ద్వారా క్రమంగా మెదడు పనితీరు మెరుగుపడి, సమాచారాన్ని త్వరగా గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

### చంకింగ్ (కాంజీ నేర్చుకునే శైలి)

సంక్లిష్ట సమాచారాన్ని చిన్న, సులభమైన భాగాలుగా విభజించడం చంకింగ్ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశం. జపాన్ కాంజీ అక్షరాలను నేర్చుకునే విధానం నుంచి ఈ టెక్నిక్ పుట్టింది. ఉదాహరణకు, ఒక పెద్ద సంఖ్యను గుర్తుంచుకోవాలంటే, దానిని చిన్న సమూహాలుగా విభజించి నేర్చుకోవడం ద్వారా మెదడుకు సులభతరం అవుతుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది.

### స్పేస్డ్ రిపిటీషన్

సమాచారాన్ని దీర్ఘకాలం గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటీషన్ అనేది ఒక శక్తివంతమైన పద్ధతి. ఈ టెక్నిక్‌లో సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధులలో (ఉదాహరణకు, 1 రోజు, 3 రోజులు, 7 రోజులు) పునరావృతం చేయడం జరుగుతుంది. భాషా నేర్చుకోవడంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. క్రమం తప్పకుండా పునరావృతం చేయడం వల్ల మెదడు సమాచారాన్ని బలంగా నిలుపుకుంటుంది.

### మైండ్ మ్యాపింగ్ (బుజాన్ శైలి)

మైండ్ మ్యాపింగ్ అనేది సమాచారాన్ని దృశ్య రూపంలో రూపొందించే పద్ధతి. ఒక కేంద్ర ఆలోచన చుట్టూ సంబంధిత విషయాలను చిత్రం లేదా రేఖాచిత్రం రూపంలో అనుసంధానం చేయడం ద్వారా ఈ టెక్నిక్ పనిచేస్తుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంతో పాటు, దానిని సులభంగా గుర్తుంచుకోవడంలో సహాయపడుతుంది. జపాన్ విద్యార్థులు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

### పురుసాటో జ్ఞాపక టెక్నిక్

పురుసాటో టెక్నిక్ సమాచారాన్ని మనసుకు సుపరిచితమైన స్థలాలు లేదా వ్యక్తిగత జ్ఞాపకాలతో అనుసంధానం చేసే పద్ధతి. ఉదాహరణకు, మీ సొంత ఊరిలోని ఒక ప్రదేశంతో సమాచారాన్ని జోడించడం ద్వారా భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ భావోద్వేగ అనుబంధం మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది.

## బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నాం పొరపాటున కూడ్లా తొద్దు



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..

అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది.

ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది.

అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుంది.

మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి.

పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

ఏ పండ్లు తినాలంటే

డైటింగ్ చేస్తున్నప్పుడు అన్ని రకాల పండ్లను మానేయల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా..ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

## కంటి దురద ఈ వ్యాధికి ప్రారంభ సంకేతం బీ కేర్ ఫుల్ బ్రదర్

వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని.. ఇటీవలి కాలంలో కళ్ళు దురద సాధారణ సమస్యగా మారింది. వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కళ్ళు దురదకు కారణమేమిటి? వాటిని నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**అలెర్జీ**

దుమ్ము లేదా ఇతర అలెర్జీ కారకాలు కళ్ళలో దురద, ఎరుపు, నీరు కారడానికి కారణమవుతాయి.

**పొడి కళ్ళు**

కళ్ళు తగినంత నీటిని ఉత్పత్తి చేయనప్పుడు లేదా కన్నీళ్లు చాలా త్వరగా పొడి బారినప్పుడు దురదగా మారుతాయి. స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడపడం, ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించడం లేదా తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం గడపడం వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**కంటి ఇన్ఫెక్షన్**

కండ్లకలక వంటి బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు దురద, కళ్ళు ఎర్రబడటానికి కారణమవుతాయి.


**కాంటాక్ట్ లెన్సులు**

కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, ఎక్కువసేపు వాటిని ధరించడం వల్ల కళ్ళు దురద లేదా అసౌకర్యంగా ఉంటాయి.

పర్యావరణ కారకం కాలుష్యం, పొగ లేదా ఇతర రసాయనాలు కళ్ళను చికాకు కలిగిస్తాయి. వేసవి ఎండ వేడి లేదా శీతాకాలపు చల్లని గాలి కళ్ళ చికాకు, దురదకు కారణమవుతాయి.

**మందుల దుష్ప్రభావాలు**

కొన్ని మందులు కళ్ళు ఎండిపోయి దురదకు కారణమవుతాయి. బ్లెఫారిటిస్ (కనురెప్పల వాపు), తామర లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలు కూడా కళ్ళ దురదకు కారణమవుతాయి. కొన్ని



సందర్భాల్లో డయాబెటిస్ లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా కళ్ళను ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు వేడి వస్తువులను తిన్న తర్వాత కూడా దురద, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో పుష్కలంగా నీరు తాగడం, టీ- కాఫీ వంటి పానీయాలు తీసుకోకపోవడం మంచిది. సమస్య తీవ్రమైతే వైద్యుడిని తప్పనిసరిగా కలవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా ఇకపై పారేయకండి ఇలా వాడితే బోలెడన్ని లాభాలు



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు.. ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.

### దీన్ని ఎలా తినాలి?

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

# దండకారణ్యంలో కార్పొరేట్ యుద్ధం


'మావోయిస్టులపై అంతిమ యుద్ధం' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టింది. అడవంతా పోలీసు క్యాంపులతో నింపేసింది. వేలాది పారామిలటరీ బలగాలు, గ్రేహౌండ్స్ దళాలతో దండకారణ్యాన్ని కొన్ని రోజులుగా జల్లెడ పడుతున్నది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆయుధాలతో అడవి అణువణువునూ శోధిస్తున్నది. ఆదివాసీ గూడేలను తగలబెడుతున్నది. నిర్దాక్షిణ్యంగా ఎన్‌కౌంటర్ పేరిట పచ్చని అడవిలో నెత్తురుటేర్లను పారిస్తున్నది. మావోయిస్టులను.. అమాయక ఆదివాసీ తెగలను ఊచకోత కోస్తున్నది. మారణహోమాన్ని సృష్టిస్తున్నది. మానవహక్కుల హననానికి పాల్పడుతున్నది. హింసతో, అణచివేతతో అడవిలో కల్లోలం రేపుతున్న ˘తేడాది జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌లో అధికారిక లెక్కల ప్రకారమే దాదాపు 500 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారంటే ఎంతటి భీతావహ పరిస్థితి నెలకొన్నదో అర్థం చేసుకోవచ్చు. మానవ హక్కుల ఉల్లంఘన ఏ తీరుగా సాగుతున్నదో ఒక అంచనాకు రావచ్చు. మరోవైపు దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని తెలంగాణ పౌరసమాజం నుంచి అంతే స్థాయిలో డిమాండ్ పెల్లుబుకుతున్నది. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రజతోత్సవ సభలో లక్షలాది జనం సాక్షిగా వేదికపై నుంచి పిలుపునివ్వడంతో రాజకీయవర్గాల్లోనూ ఒక కదలిక ప్రారంభమైంది. కానీ, కేంద్రం మాత్రం మావోయిస్టు నిర్మూలనే కాదు, అడవిలో మానవ మాత్రుడు ఉండకూడదనే ధ్యేయంతోనే ముందుకు సాగుతున్నట్టుగా స్పష్టంగా తెలిసిపోతున్నది. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతున్నది. మరింతకీ ఈ మావోయిస్టులు ఎవరు? ఎక్కడినుంచి వచ్చారు? అడవుల్లో ఎందుకు మగ్గుతున్నారు? ఆయుధాలు ఎందుకు చేపట్టారు? ఆదివాసులతో వారికి అనుబంధమెక్కడది? వారికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకున్న వైరమేమిటి? స్వజాతి జనులపై ఎందుకోసం.. ఎవరికోసం ఈ హింస? ఎవరి వికాసానికీ రక్తపాతం? ఆపరేషన్ కగార్ ఆంతర్యమేంటి? ఎవరికి లాభం? మరెవరికి నష్టం? అనే మౌలిక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటికి జవాబులు కూడా సుస్పష్టం. మావోయిస్టులు దిగంతాల నుంచి ఊడిపడలేదు. శత్రుదేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులు కాదు. ఈ భారతావని బిడ్డలే. మన సోదరీ సోదరులే. ప్రభుత్వాలకు, వాళ్లకు, మనకు మధ్య ఉన్నది కేవలం సిద్ధాంత వైరుధ్యమే. అది శాంతిభ్రదతల సమస్య కాదు. ఒక రాజకీయ ఉద్యమం. దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్షే దానికి కారణం. సూటిగా చెప్పాలంటే భారత రాజ్యాంగంలోని ఆదేశిక స్రూత్రాల అమలు కోసం ఒక వర్గం తరాలుగా సాగిస్తున్న సాయుధ పోరాటం. బిర్సా ముండా, కుమ్రంభీమ్‌ల ఆశయాల ప్రతిరూపమే నూతన ప్రజాస్వామిక విప్లవం. మరెందుకు మావోయిస్టులపై ఈ ప్రభుత్వాల యుద్ధం అంటారా? దండకారణ్యం గర్భంలో దాగిన లక్షల కోట్ల విలువైన ఖనిజ సంపద కోసం. దశాబ్దాల కిందటనే మైనింగ్ మొదలైనా అదింకా దండకారణ్యమంతటికీ విస్తరించలేదు. అందుకు ప్రధాన కారణం దండకారణ్యాన్ని పొదివి పట్టుకున్న ఆదివాసీలు. ఆ అడవిబిడ్డలకు ఆలంబనగా నిలుస్తున్న మావోయిస్టులు. అందుకే ఖనిజ సంపద దోపిడీకి ఏ అడ్డు లేకుండా చేసుకునేందుకు కార్పొరేట్‌శక్తులు, వాటి అడుగులకు మడుగులొత్తుతున్న కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆ ఆదివాసీలు, మావోయిస్టుల ఏరివేతకు కుట్రపూరిత ప్రణాళికలకు సైతం దశాబ్దాల కిందటే తెరలేపాయి. ప్రపంచంలోనే అపారమైన, అత్యంత అరుదైన ఖనిజ నిల్వలకు చిరునామా మన భారతదేశం. అందులోనూ ప్రధానంగా దండకారణ్య ప్రాంతం. మన దేశంలో అటవీ విస్తీర్ణం 2.29 మిలియన్ చ.కి.మీ. ఆ మొత్తం విస్తీర్ణంలో మధ్య భారతంలోని దండకారణ్యం 9.60 శాతం. ఇక ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, పశ్చిమబెంగాల్ తదితర అతిపెద్ద రాష్ట్రాల్లో లక్షలాది చదరపు కిలోమీటర్ల పరిధిలో దండకారణ్యం విస్తరించి ఉన్నది. తెలంగాణ ప్రాంతంలో ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలు, ఏపీలో తూర్పు గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ఆ పరిధిలోకి వస్తాయి. ఈ అటవీక్షేత్రం లక్షల కోట్ల విలువైన ఖనిజ నిక్షేపాల నిలయం. ఈ దేశ జాతి సంపద. దాని విలువ దశాబ్దకాలం కిందటనే రూ.9 వేల లక్షల కోట్లని ఒక ప్రాథమిక అంచనా. ఇప్పుడది అంతకు రెట్టింపు. ఆ ఖనిజ సంపదపై దశాబ్దాల కిందటనే సామ్రాజ్యవాదుల కన్ను పడింది. 1968లో జపాన్‌కు చెందిన బైలదిల్లా కంపెనీ మైనింగ్ ప్రారంభించి ఇనుప రజను కొల్లగొట్టడం మొదలుపెట్టింది. ఆ తర్వాత టాటా పోస్కో, ఎస్సార్ జిందాల్, రియో టింటో, బీహెచ్‌ఐ, మిట్టల్, వేదాంత రీసోర్సెస్ వంటి విదేశీ కార్పొరేట్ సంస్థలు జతకలిశాయి. ఇప్పుడు ఆ ఖనిజ సంపద దోపిడీకి అదానీ, అంబానీ తదితర దేశీయ కార్పొరేట్ శక్తులు క్యూ కట్టాయి. ఆయా కంపెనీలకు జాతి సంపదను గంపగుత్తగా దోచిపెట్టేందుకు ఢిల్లీ పెద్దలు ఒప్పందాలు చేసుకున్నారు, చేసుకుంటూనే ఉన్నారు. రాబోయే మూడు దశాబ్దాల్లోగా అక్కడి ఖనిజసంపద యావత్‌ను కొల్లగొట్టే లక్ష్యంతో బడా పారిశ్రామికవేత్తలు, వారి కనుసన్నల్లో నడుస్తున్న కేంద్రం ముందుకు సాగుతున్నట్టు స్పష్టంగా తెలిసిపోతున్నది. అదిప్పుడు మరింత విశ్వరూపం దాల్చింది. కాంగ్రెస్ హయాంలో 90వ దశకంలో జన జాగరణ్ పేరిట మొదలైన ఊచకోత ఆ తర్వాత 2005లో సల్వాజుడుంగా రూపాంతరం చెందింది. ఆపై గ్రీన్‌హంట్‌గా, ఆపరేషన్ సమాధాన్ పేరిట ముందుకువచ్చింది. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం ఏకంగా అంతిమయుద్ధం ప్రకటించింది. యుద్ధరీతులు మారాయేమో కానీ దమననీతి మాత్రం మారలేదు. రూపమేదైనా వాటి లక్ష్యం ఒక్కటే. మైనింగ్ విస్తరింత. అందుకే అడవి పొత్తిళ్ల నుంచి ఆదివాసీల తరిమివేత. మావోయిస్టుల ఏరివేత. అదిప్పుడు విశ్వరూపం దాల్చింది. కార్పొరేట్ శక్తుల కోసం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను ఆపాలని, శాంతిచర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ఇప్పటికే ప్రకటించారు. ఆ శాంతి కోసం దేశ మేధావివర్గం కూడా గళం విప్పుతున్నది. తాజాగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటనతో రాజకీయవర్గాల్లోనూ కదలిక వచ్చింది. అయినప్పటికీ కేంద్రం మాత్రం శాంతిచర్చల ఊసే ఎత్తడం లేదు. ఈ నేపథ్యంలోనే దండకారణ్యంలో శాంతి కోసం ఇప్పుడు పౌర సమాజం కూడా డిమాండ్ చేయాలి. ఎందుకంటే ఆదివాసీల విస్థాపన తర్వాత.. మావోయిస్టులను ఏరివేశాక జరగబోయేది ప్రకృతి వినాశనమే. దండకారణ్యాన్ని ఛిద్రం చేయడమే. పోయేది అడవే కదా? అడవిబిడ్డలే కదా? అని అనుకుంటే అంతకంటే పొరపాటు మరొకటి ఉండదు. భారతదేశంలో ఎక్కడా లేని జీవ వైవిధ్యానికి ఆలవాలం దండకారణ్యం. అనేక నదుల జన్మస్థానం. విస్తారమైన వర్షపాతానికి మూలధారం. భూగర్భజలాల పెంపులోనూ ఈ పర్వతశ్రేణులే కీలకం. లక్షల ఏండ్ల పర్యావరణ సమతుల్యతకు కేంద్రం. మరి ఖనిజ వనరుల కోసం అడవిని నరికేసి, పర్వతాలను పిప్పిచేశాక మిగిలేదంతా క్షామం. అంతేనా మైనింగ్ వ్యర్థాలతో నీరు, గాలి కాలుష్యం. వెరసి అడవంచు గ్రామాల్లో మానవ మనుగడే ఒక ప్రశ్నార్థకం. ఇదేమీ ఊహాజనితం కాదు. అమెజాన్ అడవిని నాశనం చేసుకొని నేడు తీవ్ర కరువు, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న బ్రెజిల్ దేశం ఓ సజీవ సాక్ష్యం. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఆఫ్రికా ఖండంలో ఒక్కొక్క దేశం చరిత్ర చెప్తున్న సత్యం. మన దేశ నడిబొడ్డులో ఆ వినాశనం ఇప్పటికే మొదలైంది. అది క్రమంగా విశ్వరూపం దాల్చుతున్నది. అందుకే ఇప్పుడు శాంతికోసమే కాదు, భవిష్యత్తు తరాల భద్రత కోసమూ గళం విప్పాలి. కదం కదపాలి. అడవిని, ఆ అడవిని వెన్నంటి కాపాడుతున్న అడవి బిడ్డల పోరాటానికి బాసటగా నిలవాలి. అది అత్యావశ్యం. మరీ ముఖ్యంగా తెలంగాణ కర్తవ్యం. ఎందుకంటే రాష్ట్ర వరదాయినిగా నిలిచే గోదావరి జలాలకు ప్రాణాధారం. ప్రాణహిత జన్మస్థానం ఆ దండకారణ్యమే.

# మరో పోరాటానికి నాంది



ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణ సమాజం నాటి పాలకుల అలసత్వంతో అణచివేతకు గురైంది. కరువు- కాటకాలతో భూములు బీళ్లు వారడం, అతివృష్టి-అనావృష్టి, ఆకలి, అప్పులు, దారిద్ర్యం వెంటాడింది. మరోవైపు పంటకు కనీస గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. వందల మీటర్ల లోతు వరకు బోర్లు వేసినా, బావులు తవ్వినా నీటి చుక్క దొరకని దుస్థితి. తెలంగాణ ఎడారిని మరిపించింది. ఆంధ్రా వలసవాద పాలనలో మన బతుకులేమిటో, మన గమనం ఏమిటో తెలియని అయోమయ పరిస్థితి. ఈ నేపథ్యంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను చూసి ఆవేదన చెంది ఒక వేగుచుక్కలాగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వచ్చారు. తెలంగాణ భౌగోళిక, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అణచివేతలను వివిధ కోణాల్లో అధ్యయనం చేసి ఉద్యమ వ్యూహాలను రూపొందించుకోవడంలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. చివరకు తన పదవులకు రాజీనామా చేసి 2001 ఏప్రిల్ 27న జలదృశ్యం వేదికగా టీఆర్‌ఎస్‌ను స్థాపించి, ప్రజలను ఉద్యమ పథంలో నడిపారు. చివరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ ఎంత నిబద్ధతతో పని చేశారో.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం స్పష్టమైన ప్రణాళికతో అంతే నిబద్ధతతో కృషి చేశారు. ఒకనాడు ఆంధ్రా పాలకులు వ్యవసాయం దండగ అన్న చోటే వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. మిషన్ భగీరథ, 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్తు, ఐటీ, పారిశ్రామికరంగాల్లో వృద్ధి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పన, కులవృత్తులకు చేయూత, ఆసరా పింఛన్లు అందజేశారు. దశాబ్దం పాటు కొనసాగిన కేసీఆర్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయి. వినూత్న పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకొచ్చారు. కానీ, గత దశాబ్ద కాలంగా జరిగిన అభివృద్ధి 16 నెలల కాంగ్రెస్ పాలనలో తిరోగమనం చెందడం బాధాకరం. శాంతియుతంగా సుదీర్ఘ కాలం పోరాటం చేసి, తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన స్వరాష్ట్రాన్ని సాధించి, దశాబ్దం పాటు అధికారంలో ఉండి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవాలు జరుపుకొంటున్న వేళ దగాపడిన తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఈ రజతోత్సవ సభ మరో పోరాటానికి నాంది పలుకనున్నది.

# పచ్చని పల్లెల్లో రాజకీయాల చిచ్చు



పల్లెటూరు అంటేనే ప్రకృతి సోయగాలు, అందమైన జీవితం, ఆనందాయక జీవనం, పరస్పర సహకారం, స్నేహబంధాలకు నిలయం. గడిచిన తరాల పల్లె ప్రజలు భేదాభిప్రాయాల కంటే బంధాలు, బంధుత్వాలకు ఎక్కువ విలువిచ్చేవారు. కానీ, రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువైంది. కొందరు నేతలు తమ స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొడుతున్నారు. వారిలో వారికే చిచ్చుపెట్టి పగలు, ప్రతీకారాలతో కొట్టుకుచచ్చేలా చేస్తున్నారు. తద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు. పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి కల్మషమెరుగని మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నది. ప్రతి ఎన్నికతో పాటే పల్లెల్లో విభేదాలు, పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాలపైనా గొడవ పడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు. ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండటం.. మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారు మిత్రులుగా మారడం చూస్తున్నాం. కొన్నిసార్లు బంధువులను కూడా బద్ధ శత్రువులుగా మారుస్తున్నాయి పల్లె రాజకీయాలు. చాలా చోట్ల గ్రామ పంచాయతీ సమావేశాలు అభివృద్ధి చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారుతున్నాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కంటే పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు, ఎవరు ఏ పార్టీకి చెందినవారనే విషయాలే ప్రధానాంశాలు అవుతున్నాయి. పల్లెలో పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు, అతని కింద చిన్న నాయకులు.. వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు.. వెరసి గ్రామాభివృద్ధి కుంటుపడి రాజకీయ కక్షలు పెరుగుతున్నాయి. ఈ వర్గ విభేదాల కారణంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందించే నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలందరికీ, ముఖ్యంగా అర్హులైన వారికి చేరడం లేదు. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికే పరిమితమవుతున్నాయి. పథకాలు అర్హులైన, అవసరమైన వారి దరి చేరకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలామంది వృద్ధులు, మహిళలు, పేదలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. ఒకప్పుడు గ్రామాభివృద్ధి కోసం కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో నిరాశ, నిస్పృహలు అలుముకుంటున్నాయి. ఊరంతా కలిసికట్టుగా ఎదగాలనే కలలు.. 'మా వర్గమే గెలవాలనే కుటిల కాంక్షలో కనుమరుగైపోతున్నాయి. ఒక పార్టీ గెలిచి మరో పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండటం.. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం.. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం.. వృద్ధులకు గౌరవం లభించడం.. ప్రభుత్వ పథకాలు బలహీనవర్గాలకు అందడం. ఒక్కమాటలో చెప్పాలంటే గెలుపంటే సామూహిక అభివృద్ధి. రాజకీయాలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పు కాదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తును నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు ఓటరుకు ఉంది. కానీ, అది గ్రామస్థాయిలో వ్యక్తిగత పగ, ప్రతీకారాలకు సాధనంగా మారడం మాత్రం సరైనది కాదు. అందుకే పల్లె ప్రజలు విచక్షణతో మెలగాలి. పెద్ద పెద్ద నాయకులంతా బాగానే ఉంటారు. కానీ, గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్షలతో జీవిస్తుంటారు. ఇలా పగప్రతీకారాలు పెంచుకుంటూపోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బతికించుకోవాలి. అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం రాజకీయాలు చేయాలి. తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం సరికాదు. రాజకీయం ఎప్పుడూ అభివృద్ధి కోసం ఉండాలి. అంతేతప్ప వినాశనానికి కాదు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఆస్కారం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా ఈ రాజకీయ కక్షలను పక్కనపెట్టి.. పల్లెలో సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్లీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చాలి. అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగడమే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం.

# డీలిమిటేషన్‌పై గొంతెత్తాలి

సంఖ్యాబలంతో లోక్‌సభ, రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, టీడీపీ వంటి మిత్రపక్షాల సహకారం బీజేపీకి తోడైంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశమున్నది. ఎన్డీఏ, ఇండియా కూటములతో సంబంధం లేకుండా దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా పోరాడకపోతే.. దక్షిణాది రాష్ట్రాలకు, ఇక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే లోక్‌సభ స్థానాల సంఖ్య భారీగా పెరుగుతుంది. అదే జరిగితే ఉత్తరాది రాష్ట్రాలు భారీగా లబ్ధి పొందుతాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గి, భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువ లేకుండాపోతుంది. 1951-52లో దేశ జనాభా 36 కోట్లు కాగా, అప్పుడు లోక్‌సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో లోక్‌సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏండ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణ చేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పటి ప్రధాని వాజపేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా? అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది. ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం 80 లోక్‌సభ స్థానాలున్నాయి. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 120కి చేరుకునే అవకాశం ఉంది. రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్ సహా ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగే ఆస్కారం ఉంది. 1952లో



పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 ఉన్నప్పుడు, అందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాటా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే, ప్రస్తుతం డీలిమిటేషన్‌తో తెలంగాణలో లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 20కి మాత్రమే పెరుగుతాయి. ఏపీలో 25 నుంచి 28కి, తమిళనాడులో 39 నుంచి 41కి సీట్లు పెరిగే ఆస్కారం ఉంది. జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటే పార్టీ సులభంగా కేంద్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకుంటుంది. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులను కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. ఈ తరుణంలో పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గితే దక్షిణాదిని కేంద్రం అస్సలు పట్టించుకోదు. డీలిమిటేషన్ వల్ల మనకు జరిగే అన్యాయంపై దక్షిణాదికి చెందిన మెజారిటీ రాజకీయ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందుంచారు. డీలిమిటేషన్‌ను మరో 25 ఏండ్లు వాయిదా వేయాలన్నది ఇందులో ముఖ్యమైనది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జనసేనతోపాటు వైఎస్‌ఆర్‌సీపీ సైతం ఈ దక్షిణాది రాజకీయ పార్టీల జేఏసీలో యాక్టివ్‌గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్రంలోని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు దక్షిణాదికి అన్యాయం చేసే డీలిమిటేషన్‌పై పోరాడాలి. లేకపోతే ప్రజల ముందు ముద్దాయిలుగా నిలబడాల్సి ఉంటుంది.

# అధ్యక్షుడి ఎంపిక అంతర్మథనం




బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో గతంలో ఆరెస్సెస్‌దే పెత్తనం సాగేది. అయితే, ఇదంతా 2014కు ముందు ముచ్చట. 2014, 2019 ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతు అవసరం లేకుండా బీజేపీని మోదీ సోలోగా ఎప్పుడైతే అధికారంలోకి తీసుకువచ్చారో అప్పట్నుంచి పరిస్థితి మారిపోయింది. కానీ, 2024లో సీన్ మళ్లీ రివర్స్ అయ్యింది. ఈ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పార్టీ అధ్యక్షుడి ఎంపికలో మోదీ ప్రభావం నామమాత్రంగా మారడంతో.. తమ ఉనికిని చాటుకోవడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. మరోవైపు తమకు నచ్చిన వ్యక్తిని అధ్యక్షుడిగా ప్రకటించాలని మోదీ-షా వర్గం పట్టుబడుతున్నది. వెరసి సంఘ్‌పరివార్ నేతలు, బీజేపీ నాయకుల మధ్య నెలకొన్న ఈ వివాదం కారణంగా బీజేపీ అధ్యక్షుడి ఎంపికలో తీవ్రమైన జాప్యం నెలకొన్నట్టు అర్థమవుతున్నది. బీజేపీ తర్వాతి అధ్యక్షుడు ఎవరన్న దానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఆరెస్సెస్, బీజేపీ నాయకుల మధ్య కుదిరే ఏకాభిప్రాయంపై ఆధారపడే కమలం అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందనేది గత అనుభవాలను బట్టి అర్థమవుతున్నది. అయితే, ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తున్నది. మార్చి 30న నాగ్‌పూర్‌లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఆరెస్సెస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ మెమోరియల్‌ను ఆయన సందర్శించారు. అదే సమయంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో మోదీ భేటీ అయ్యారు. దీంతో అధ్యక్షుడి ఎంపిక విషయంలో ఆరెస్సెస్-బీజేపీ మధ్య నెలకొన్న పొరపొచ్చాలకు ముగింపు పలకడంతో పాటు కొత్త అధ్యక్షుడి ఎంపిక త్వరలోనే జరుగుతుందని అందరూ భావించారు. అయితే, అలా జరగలేదు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడి ఎంపికకు మరింత సమయం పట్టేలా కనిపిస్తున్నది. 2020లో బీజేపీ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన జగత్ ప్రకాశ్ నడ్డా ఇప్పటికీ ఆ పదవిలో కొనసాగుతున్నారు. బీజేపీలో సాధారణంగా 'వన్ మ్యాన్, వన్ పోస్ట్' అనే నిబంధన ఉంటుంది. అయితే, ఈ సూత్రానికి అతీతంగా నడ్డా అధ్యక్ష పదవితో పాటు ఆరోగ్య మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పలు పదవులను చేపట్టడం గమనార్హం. నిర్ణీత సమయంలో అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను చేపట్టడం ఆ పార్టీలో ఓ ఆనవాయితీగా, నియమంగా ఉండేది. అయితే, ఈసారి అది గాడి తప్పినట్టు తెలుస్తున్నది. గత చరిత్రను చూసుకుంటే, ఆరెస్సెస్ ఎంపిక చేసిన వ్యక్తినే బీజేపీ అధ్యక్షుడిగా నియమించడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే, గడిచిన పదేండ్లలో చూడని విధంగా నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మ్యాజిక్ ఫిగర్ కంటే తక్కువగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో అధ్యక్షుడి ఎంపికలో తన ఉనికిని చాటుకోవడానికి, బీజేపీ నియంత్రణను తగ్గించడానికి ఆరెస్సెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మరుసటి ఏడాది దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడుతో పాటు పశ్చిమబెంగాల్‌లో, ఆ తర్వాతి ఏడాది సంఘ్ పరివార్‌కు అడ్డాలుగా పిలిచే యూపీ, గుజరాత్ అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పార్టీ క్యాడర్‌పై పట్టున్న విశ్వాసపాత్రుడిని అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. ఈ క్రమంలోనే 2024 ఆగస్టులో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నివాసంలో అత్యున్నత స్థాయి భేటీ జరిగింది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ అగ్రనేత దత్తాత్రేయ హొసబాలే, ఆరెస్సెస్ సంయుక్త కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సంస్థాగత నైపుణ్యాలు కలిగిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని ఆరెస్సెస్ ప్రయత్నిస్తుండగా, మోదీ-షా ద్వయం మెప్పు పొందిన వ్యక్తిని అధ్యక్షుడిగా నియమించాలని బీజేపీ పరివారం పట్టుబడుతున్నది. గడిచిన పదేండ్లలో బీజేపీ అధ్యక్షుడు పార్టీకి సంబంధించిన వ్యక్తిగా కంటే మోదీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తిగా ఎక్కువగా పని చేసినట్టు ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, ఇప్పుడు ఎంపిక చేసే వ్యక్తి ప్రభుత్వం నీడలో కాకుండా స్వతంత్రంగా పనిచేయాలని సంఘ్ పరివార్ కోరుకుంటున్నది. అడ్మినిస్ట్రేటివ్, ఆర్గనైజేషనల్ స్కిల్స్ కలిగిన సంఘ్ నేత శివరాజ్‌సింగ్ చౌహాన్ లేదా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ లేదా బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి సంజయ్ జోషీని బీజేపీ తర్వాతి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఆరెస్సెస్ భావిస్తున్నది. అయితే, దీనికి భిన్నంగా.. కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్ లేదా భూపేంద్ర యాదవ్ లేదా ధర్మేంద్ర ప్రధాన్‌ను అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టాలని బీజేపీ నాయకత్వం తలపోస్తున్నది. ఒకవేళ, దక్షిణాదికి అవకాశం ఇవ్వాలనుకుంటే.. తెలంగాణ నుంచి ఎవరో ఒకరికి లేదా మహిళకు అవకాశం కల్పించాలనుకుంటే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరికి పట్టం కట్టాలని బీజేపీ భావిస్తున్నది. కాగా యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు బీజేపీ అధ్యక్షులను నియమించాల్సి ఉన్నది. ఈ క్రమంలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపికపై ఆరెస్సెస్, బీజేపీ మధ్య చర్చలు త్వరలోనే కొలిక్కివచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

# బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

# భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.


**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

# సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుబాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

# మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

# ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా




తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డొనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెళ్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. డయానా కిడ్స్ షో: కిడ్స్ డయానా షోలో చిన్న అమ్మాయి డయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.

# భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా



రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు.



బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.

**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com